Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

అధునాతన సాంకేతికతతో.. ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు మీ ముందుకు వచ్చిన

ప్రజా టెలివిజన్

PRAJA TELEVISION The People's Favour

యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు. నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..

మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి 8309979541

సంప్రదించండి: 8309979541, 9494659622

ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 173 | హైదరాబాద్ | ఆదివారం 17 మే 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR




## పెట్రో ధరలు పైపైకి!

### రూ.10 మేర పెరిగే అవకాశం

- ఇప్పటికే డీజిల్, పెట్రోల్.. లీటర్‌కు 3 చొప్పున పెంపు
- లీటర్‌కు రూ.18 వరకు నష్టపోతున్న చమురు కంపెనీలు
- ఆయా సంస్థల నష్టాల భర్తీకి ధరల పెంపు అనివార్యం
- అదే జరిగితే.. రవాణా చార్జీలూ పెరుగుదల
- ముమ్మందు నిత్యావసర వస్తువులు మరింత ప్రియం

- 2లో




ఒక్కసారి కమిట్ అయితే..

# 2034 వరకు నేనే సీఎం

## తెలంగాణ ముఖ్యమంత్రి ధీమా

- గతంలో అనుకున్నది సాధించుకున్న రేవంత్
- మూడోసారి గెలుపు బాధ్యతలూ తీసుకున్న నేత
- ఆ తర్వాతే జాతీయ రాజకీయాల్లోకి..

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

కాంగ్రెస్ పార్టీలో సీనియర్లు ఎంత మంది ఉన్న ఆయనకు అవకాశం దక్కిందంటే దాని వెనుక ఆయన కృషి, పట్టుదల, కార్యదక్షత ఉన్నాయన్నది నిర్వివాదాంశం. సీఎం సీటుపై కూర్చున్న ఆయన ఇంకో రెండు టర్మ్‌లు నేనే సీఎం అంటూ ఘంటాపథంగా ప్రకటించారు. ఈ వ్యాఖ్యలన్నీ ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. కాంగ్రెస్ పార్టీని

- మిగతా 2వ పేజీలో

ఒకసారి కమిట్ అయితే నా మాట నేనే వినను అన్న సినిమా డైలాగ్ సరిగ్గా సీఎం రేవంత్‌రెడ్డికి సరిపోతుందేమో. నిజం ఆయన ఒకసారి అన్నాడంటే దానిని సాధించు కుతీరుతారు. గతంలో తొందరలోనే నేను తెలంగాణకు ముఖ్యమంత్రి అవుతానని ఓ సందర్భంలో చెప్పారు. అన్నట్లుగానే పదేళ్లు తిరగకముందే ఆయన సీఎం సీటుపై కూర్చున్నారు.



## ప్రధాన్‌ను బర్తరఫ్ చేయండి

### నీట్‌పై ప్రధాని మోదీకి రాహుల్ గాంధీ డిమాండ్

న్యూఢిల్లీ: నీట్ పేపర్ లీకేజీ ఉదంతం నేపథ్యంలో విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించాలని, లేదా ఈ వైఫల్యానికి వ్యక్తిగతంగా బాధ్యత వహించాలని ప్రదాని మోదీని శనివారం కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. బీజేపీ-ఆర్‌ఎస్‌ఎస్ కుమ్మక్కై దేశ విద్యా వ్యవస్థను ధ్వంసం చేస్తున్నాయని, ఫలితంగా 22 లక్షల మంది నీట్ అభ్యర్థుల ఆకాంక్షలు వృథా అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. 'నీట్‌కు రెండు రోజుల ముందుగానే వాట్సాప్‌లో ప్రశ్నపత్రం లీకైన విషయం దేశం యావత్తూ తెలిసిపోయింది. ఈ విషయంలో తానేమీ చేయలేనని మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అంటున్నారు. ప్రశ్న పత్రాల లీకేజీల కట్టడికి పార్లమెంట్ కమిటీ చేసిన సిఫారసులను ప్రభుత్వం బుట్టదాఖలు

- మిగతా 2వ పేజీలో




## గొప్ప కలలున్నాయి

### దేశ ఆకాంక్షలు సరిహద్దులకే పరిమితం కావు

- భారతదేశం నేడు అవకాశాల గనిగా మారింది
- మీ పెట్టుబడులకు గొప్ప ప్రతిఫలం లభిస్తుంది
- నెదర్లాండ్స్‌లో ప్రవాస భారతీయులకు ప్రధాని పిలుపు

ద హేగ్: భారత్ అంటే అవకాశాల గని అని ప్రధాని నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మార్పునకు లోనవుతోందని తెలిపారు. భారతదేశ ఆకాంక్షలు ఇకపై సరిహద్దులకే పరిమితం కాబోవని అన్నారు. ప్రధాని మోదీ శనివారం నెదర్లాండ్స్‌లో పర్యటించారు. రాజధాని ద హేగ్‌లో ప్రవాస భారతీయుల సదస్సులో ప్రసంగించారు. భారత్ నేడు గొప్ప కలలు కంటోందని, దేశ యువత ఆకాంక్షలు ఆకాశాన్నంటుతున్నాయని వ్యాఖ్యానించారు. 21వ శతాబ్దంలో ?

- మిగతా 2వ పేజీలో



## గడబిడ వద్దు

### సర్ పేరిట బీజేపీ వివాదాలు సృష్టిస్తుంది

- ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి.. రాష్ట్రంలో బీజేపీ లేనే లేదు
- ఎంపీ ఎన్నికలప్పుడు వచ్చిన గాలి గత్తర వల్ల కొంత కనిపిస్తుంది
- బీజేపీ.. సోషల్ మీడియాలో ఎక్కువ, సొసైటీలో తక్కువ: కేటీఆర్

తెలంగాణ వ్యాప్తంగా 'కాంగ్రెస్ పోవాలి, కేసీఆర్ రావాలి' అన్న ఆలోచన ప్రతి ఒక్కరిలో ఉన్నదని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా ప్రజావ్యతిరేక కాంగ్రెస్‌ను పక్కనపెట్టి, కేసీఆర్ ప్రభుత్వాన్ని తిరిగి తీసుకువస్తారని తెలిపారు.

హైదరాబాద్, మే 16 (ప్రజాతీర్పు)

శనివారం తెలంగాణ భవన్‌లో జరిగిన సనత్‌నగర్ నియోజకవర్గానికి చెందిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు. రాష్ట్రంలో చేపట్టనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్‌ఐఆర్) కార్యక్రమానికి సంబంధించి ఎంపిక చేసిన బూత్ లెవెల్ అసిస్టెంట్ల(బీఎల్‌ఏ)తో కూడిన ఈ సమావేశంలో కేటీఆర్ వారికి దిశానిర్దేశం చేశారు. సాధారణంగా జరిగే ఈ ప్రత్యేక ఓటర్ల వడపోత కార్యక్రమాన్ని బీజేపీ దేశవ్యాప్తంగా అనేక వివాదాలు సృష్టించిందని కేటీఆర్ ఆరోపించారు. కేవలం తమకు వ్యతిరేకంగా

- మిగతా 2వ పేజీలో

# జైలుకు బండి భగీరథ్

## 14 రోజుల రిమాండు.. చర్లపల్లికి తరలింపు

- అంతకుముందు హైడ్రామా
- అదుపులోకి తీసుకున్నట్లు పోలీసుల వెల్లడి
- తానే అప్పగించానంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రకటన



హైదరాబాద్ : పోక్సో కేసులో నిందితుడైన బండి భగీరథ్‌ను శనివారం రాత్రి పోలీసులు అరెస్టు చేశారు. న్యాయమూర్తి అతనికి 14 రోజుల రిమాండ్ విధించారు. ఈ క్రమంలో శనివారం ఉదయం నుంచే నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. ముందస్తు బెయిలుకు, అరెస్టు నుంచి రక్షణకు హైకోర్టులో భగీరథ్‌కు ఉపశమనం లభించని నేపథ్యంలో పరిణా మాలు వేగంగా మారిపోయాయి. శనివారం ఉదయం పోలీసులు భగీరథ్‌పై లుకౌట్ సర్క్యులర్ జారీ చేశారు. అతణ్ని పట్టు కోవడానికి ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌లోని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ నివాసానికి సైతం వెళ్లారు. ఈ నేపథ్యంలో తన కుమారుడిని తానే పోలీసులకు అప్పగించినట్లు రాత్రి 8 గంటల సమయంలో బండి సంజయ్ ప్రకటన విడుదల చేశారు. ఆ తర్వాత కొద్దిసేపటికే భగీరథ్‌ను అరెస్టు చేశామంటూ సైబరాబాద్ పోలీసులు ప్రకటించారు. పోలీస్ అకాడమీ (అప్పా జంక్షన్) సమీపంలో అదుపులోకి తీసుకున్నామని, నేరుగా పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు వెల్లడించారు. భగీరథ్‌ను స్టేషన్ తీసుకెళ్లగానే కేసు పర్యవేక్షణాధికారిణి, డీసీపీ రితిరాజ్ అక్కడికి చేరుకున్నారు. ఏసీపీ శంకర్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ విజయ్‌వర్ధన్ నిందితుడిని కోర్టుకు తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. అరెస్టును ప్రకటించాక భగీరథ్‌కు తొలుత స్థానిక ప్రభుత్వాసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించారు. అనంతరం

- మిగతా 2వ పేజీలో



## పట్టణాల్లో నివాస ప్రాంతాలకు సమీపంలోనే ఇందిరమ్మ ఇళ్లు

### రెండో విడతలో అనేక వెసులుబాట్లు

- ఈ నెలాఖరులోపు భూవిలువ సవరణ
- ఇష్టాగోష్ఠిలో మంత్రి పొంగులేటి

హైదరాబాద్: పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్లను పేదలు నివాసం ఉంటున్న ప్రాంతాలకు సమీపంలోనే నిర్మించి ఇవ్వనున్నట్లు రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి

- మిగతా 2వ పేజీలో



## వచ్చే ఏడాది చివరికల్లా.. దేవాదుల పూర్తి

### 38.16 టీఎంసీలతో 10 జిల్లాలోని 5.57 లక్షల ఎకరాలకు సమృద్ధిగా సాగునీరు

- సవరించిన అంచనాలతో పెరిగిన మొత్తం వ్యయం రూ. 18,400 కోట్లు
- ప్రాజెక్టుకు పెట్టిన ఖర్చు రూ. 14,422 కోట్లు
- మరో 3,978 కోట్లతో ప్రాజెక్టును పూర్తిచేసేందుకు నిర్ణయం
- ఇప్పటికే 87.70 శాతం పనులు పూర్తి
- నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ వెల్లడి

- 2లో

# గడబిడ వద్దు

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న పార్టీల ఓటర్లను, వారి మద్దతుదారులను ఓటర్ల జాబితా నుంచి తొలగించడం, ప్రాంతీయ పార్టీలు ఉన్న రాష్ట్రాల్లో ఈ సర్‌ను అడ్డగోలుగా వినియోగించడం వంటి అనేక ఆరోపణలను అటు బీహార్, బెంగాల్, ఇతర రాష్ట్రాల్లో ఎదుర్కొన్నదన్నారు. కానీ, తెలంగాణ రాష్ట్రంలో ఎలాంటి గడబిడలకు తావు లేకుండా.. బీజేపీ ఆటలు సాగకుండా, బీజేపీ అరాచకాలు నడవకుండా బీఆర్ఎస్ కార్యకర్తలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పార్టీ తరఫున ఎంపికైన బూత్ లెవెల్ అసిస్టెంట్లు, బీఎల్ఏలు ఒక్కరి ఓటు హక్కు కూడా అధికారంలో ఉన్న బీజేపీ, కాంగ్రెస్ కలిసి తొలగించకుండా కాపాడాలని సూచించారు. దీనికోసం ఎస్ఐఆర్‌పైన పూర్తి అ వగాహన కలిగి అవసరమైతే దీనికోసం మరోసారి బీఎల్ఏలకు పార్టీ తరఫున శిక్షణ సమావేశం ఏర్పాటు చేస్తామని కేటీఆర్ అన్నారు. తెలంగాణలో బీజేపీ లేనే లేదని, కేవలం పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా వచ్చిన గాలి గత్తర వల్ల కొంత కని పిస్తుందన్నారు.కేవలం సోషల్ మీడియాలో ఎక్కువ, సొసైటీలో తక్కువ ఉన్న పార్టీ బీజేపీ అన్నారు. బీజేపీకి బిల్డప్ తప్పించి ఇంకేమీ ఉండదన్నారు. కేవలం ఒకరి పైన ఒకరికి ఉసిగొల్పాలన్న ఆలోచనలోనే బీజేపీ ఎప్పు డు ఉంటుందన్నారు. గతంలో కూడా ఎస్ఐఆర్ పైన తీవ్రమైన ఆరోపణలు వచ్చి నప్పుడు, ఎన్నికల కమిషన్‌కి పార్టీ తరఫున లేఖ రాసిన విషయాన్ని, ఆ తర్వాత ఎన్నికల కమిషన్ పార్టీ ప్రతినిధుల బృందాన్ని స్వయంగా ఆహ్వానించింది అన్నారు. ఆ సందర్భంగా ఎస్ఐఆర్‌ను అత్యంత పారదర్శకంగా, పార్టీలకు అతీతంగా, ఎవరికీ లాభం కలగకుండా నిర్వహించాలని సూచించామని కేటీఆర్ గుర్తుచేశారు. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో ఉన్న దొంగ ఓట్లు, డబుల్ ఓట్లను గుర్తించి తొలగించేలా చూడాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఈ దొంగ ఓట్లు, డబుల్ ఓట్ల వ్యవహారం వల్లనే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎదురైన ఇబ్బందులను, ఓటమిని కేటీఆర్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇక హైదరాబాద్ నగరంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేస్తున్న కూల్చివేతలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. హైదరాబాద్ నగరంలో కనీసం తాగునీటి సరఫరా, దోమల నియంత్రణ వంటి అంశాలను కూడా నిర్వహిం చలేని పరిస్థితిలో కాంగ్రెస్ ఉన్నదన్నారు. మనం అధికారంలో ఉన్నప్పుడు హైదరాబాద్‌ను అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలి పామని, అందుకే హైదరాబాద్ నగర ప్రజ లు ప్రతిపక్ష పార్టీలకు ఏమాత్రం అవకాశం ఇయ్యకుండా పూర్తిగా మన పార్టీకే మద్దతు ఇచ్చారన్నారు.

## పట్టణాల్లో నివాస ప్రాంతాలకు సమీపంలోనే

# ఇందిరమ్మ ఇళ్లు

(మొదటి పేజీ తరువాయి)

శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం సచివాలయంలో మంత్రి విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. గత 25 రోజులుగా అన్ని జిల్లాల ప్రజాప్రతినిధులతో సమీక్షలు నిర్వహించి పథకాలపై విస్తృతంగా చర్చించామని... ప్రజాప్రతినిధులు తెలిపిన సమస్యలను పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. "గత ప్రభుత్వం శాసనసభ ఎన్నికలకు ముందు 38 వేల ఇళ్లను లబ్ధిదారులకు ఖరారు చేసింది. దానిపై మేం శాస్త్రీయ సర్వే నిర్వహించాం. 16 వేల మంది ఈ ఇళ్లలో చేరనట్లుగా గుర్తించాం. హైదరాబాద్‌లో పనిచేసుకుని జీవించే వారికి ఎక్కడో 25 కి.మీ.దూరంలో ఇళ్లు ఇవ్వడంతో వారిలో కొందరు కిరాయికి ఇచ్చారని తెలుసుకున్నాం. అందుకే పేదలకు అనువైన ప్రాంతాల్లోనే ఇళ్లు కేటాయించాలని నిర్ణయించాం. గతంలో కేటాయించిన వాటిలో నివాసం ఉండని వారి ఇళ్లు రద్దు చేస్తాం. వారెక్కడైనా కోరుకుంటే అక్కడ ఇస్తాం. శిథిలావస్థకు చేరిన వాంబే, ఎన్ఆర్‌జేఏఎంఎస్ కాలనీల ఇళ్ల స్థానంలో కొత్తవి నిర్మించి ఇస్తాం. మంత్రివర్గంలో ఈ అంశాలన్నీ చర్చిస్తాం" అని తెలిపారు.

### పై అంతస్తు నిర్మించుకునేలా...

ఉమ్మడి కుటుంబాలలో తక్కువ స్థలంలో ఇల్లు కట్టుకుంటే ఉన్న ఇంటిపై పై అంతస్తుగా ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకునే అవకాశాన్ని పరిశీలిస్తున్నామని మంత్రి తెలిపారు. "తొలి విడతలో 1.32 లక్షల ఇళ్లు పూర్తయ్యాయి. జూన్ 2న ప్రారంభంకానున్న రెండో విడతలో అనేక వెసులుబాట్లు కల్పించనున్నాం. గోడలు, బేస్‌మెంట్, స్లాబ్ ఇలా ఏదైనా ఒక దశవరకు ఉన్న ఇళ్లను పూర్తి చేసుకునేలా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం. గత ప్రభుత్వం మంజూరు చేసిన రెండు పడక గదుల ఇళ్లను పూర్తి చేసేందుకు గుత్తేదారులు ముందుకు రావడం లేదు. వాటిని అర్హులైన వారికి కేటాయించి మిగిలిన పనులు పూర్తి చేసుకునేలా ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తాం. బహుళ అంతస్తుల భవనాల్లో ఉన్న వాణిజ్య దుకాణాలను లీజుకు ఇవ్వకుండా విక్రయించి భవనాల సంఘాలకు ఆ డబ్బు డిపాజిట్ చేస్తాం.

### ఓఆర్ఆర్ లోపల ఎకరా కనిష్ఠంగా రూ.15 లక్షలు చేస్తాం

రాష్ట్రంలో భూముల ప్రభుత్వ విలువ హెచ్చుతగ్గులుగా ఉందని అందుకే సవరణ చేపట్టినట్లు మంత్రి తెలిపారు. "ఆర్థికవేత్త అరవింద్ సుబ్రహ్మణ్యం సలహా మేరకు రాష్ట్రంలో ఈ నెలాఖరులోపు భూముల విలువ సవరిస్తాం. బాహ్యవలయ రహదారి పరిధిలో బహిరంగ ధర అధికంగా ఉండగా, ప్రభుత్వ విలువ చాలా తక్కువగా ఉంది. ఓఆర్ఆర్ లోపల ఎకరా కనిష్ఠంగా రూ.15 లక్షలు చేస్తాం" అని తెలిపారు.

# ప్రధాన్‌ను బర్తరఫ్ చేయండి

(మొదటి పేజీ తరువాయి)

చేసింది. ప్రతిపక్ష సభ్యులు ఆ కమిటీలో ఉండటమే ఇందుకు కారణం'అని రాహుల్ ఎక్స్‌లో విడుదల చేసిన వీడియోలో పేర్కొన్నారు. 'దేశం మూలాలపైనే మీ ప్రభుత్వం దెబ్బకొట్టింది. కేవలం డబ్బు సంపాదన కోసమే విశ్వవిద్యాలయాల వైస్ చాన్స్‌లర్లు, ప్రొఫెసర్ల పదవుల్లో ఆర్ఎస్ఎస్, బీజేపీ సంబ్యాదీకులను కూర్చోబెట్టారు. పెద్ద అక్రమ కూటమి'అని రాహుల్ ఆరోపించారు. ఈ కూటమి దేశ విద్యా వ్యవస్థను నాశనం చేసిందన్నారు. 'ఓ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ అవ్వాలంటే కావాల్సింది పరిజ్ఞానం అనుభవం కాదు, ఆర్ఎస్ఎస్‌కు సంబంధించిన వ్యక్తి అయి ఉంటే చాలు. ఈ విషయం దేశంలో అందరికీ తెలుసు'అని ఆయన వ్యాఖ్యానించారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలకు అనుగుణంగా లేని వారు వైస్ చాన్స్‌లర్ అయ్యే అవకాశమేలేదన్నారు. అందుకే, ఇప్పటి వరకు కనీసం 80సార్లు పరీక్ష పేర్లు లీకై, 2కోట్ల మంది యువత భవిష్యత్తు నాశనమైందని ఆరోపించారు.

## వచ్చే ఏడాది చివరికల్లా..

# దేవాదుల పూర్తి

హైదరాబాద్, మే 16 : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న దేవాదుల ఎత్తిపోతల పథకం (జేసీఆర్‌డీఎల్ఐఎస్) 2027 డిసెంబర్ మాసాంతానికి పూర్తి చేసేందుకు రూట్ మ్యాప్ సిద్ధం చేసినట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రకటించారు. 38.16 టీఎంసీల నీటితో హనుమకొండ, వరంగల్, జనగామ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట, సిద్దిపేట, మహబూబాబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలతో పాటు కరీంనగర్ జిల్లాలకు చెందిన 5.57 లక్షల ఎకరాలకు సమృద్ధిగా సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రాధాన్యత క్రమంలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులపై దృష్టి సారించిన విషయం తెలిసిందే. అందులో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన దేవాదుల ఎత్తిపోతల పథకం ప్రాజెక్టును పూర్తి చేసేందుకు ప్రభుత్వం రూట్ మ్యాప్ రూపొందించి పనులలో వేగాన్ని పెంచింది. అందులో భాగంగానే దేవాదుల ఎత్తిపోతల పథకం పనుల పురోగతిపై శనివారం సచివాలయంలో సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కతో కలసి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. సీఎస్ రామకృష్ణారావు, ఎంపీ బలరాం నాయక్‌తో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన శాసనసభ్యులు కడియం శ్రీహరి, కే ఆర్ నాగరాజు, మురళీ నాయక్, దొంతు మాధవరెడ్డి, జీ.సత్యనారాయణ, రామచంద్ర నాయక్, పల్లా రాజేస్వర్ రెడ్డి, నీటిపారుదలశాఖ ప్ర ధాన కార్యదర్శి ఈ శ్రీధర్, సహాయ కార్యదర్శి కే శ్రీనివాస్, సలహాదారు ఆదిత్యానాథ్ దాస్, ఈఎన్సీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పెట్రో ధరలు పైపైకి!

## రూ.10 మేర పెరిగే అవకాశం

### ముమ్ముందు నిత్యావసర వస్తువులు ప్రియం

న్యూఢిల్లీ, మే 16: పెట్రోల్, డీజిల్ ధరలు త్వరలో లీటర్‌కు రూ.10 వరకు పెరిగే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో చమురు సంస్థలు నష్టాలు భరిస్తూవస్తున్నాయని, ఆ నష్టాలను అధిగమించాలంటే ఆయా సంస్థలు ధరలు పెంచక తప్పే పరిస్థితి లేదని వెల్లడిస్తున్నారు. దేశీయ ఇంధన విక్రయాల్లో చమురు సంస్థల వాటా 90 శాతం వరకు ఉంటుంది. అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు పెరగడం తో ఆయా సంస్థలు లీటర్ ఇంధనంపై రూ. 18 వరకు నష్టపోతున్నాయి. ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ 'ఎంకే గ్లోబల్' అంచనా ప్రకా రం.. చమురు సంస్థలను నష్టాలను గట్టెక్కించేందుకే కేంద్రం ధరల పెంపునకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ధరల పెంపు ఒకేసారి ఉం డొచ్చని, లేదంటే 2-3 వారాల్లో దశలవారీగా పెరుగవచ్చని అంచనా వేస్తున్నారు. పెట్రోల్, డీజిల్‌పై ఆయిల్ కంపెనీలు ఇటీవల లీటర్‌కు రూ.3 చొప్పున పెంచిన సంగతి తెలి సిందే. పశ్చిమాసియా ఉద్రిక్తతలు, సంక్షోభం వల్ల అంతర్జాతీయ మార్కెట్ కుదుపులకు లోనవుతున్నది. గల్ఫ్ దేశాలు ఇతర దేశాలకు ముడిచమురు రవాణా చేయడం కష్ట తరంగా మారింది.

ఆ ప్రభావం భారత్‌పైనా పడింది. దీంతో ఇంధన ధరల పెరుగుదలను నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకం వసూలును తాత్కాలికంగా నిలిపివేసింది. చమురు కంపెనీలు సైతం తమ లాభాలను వదులుకుని, కొంత మేర నష్టాలు భరించాయి. కానీ, నష్టాలను ఎక్కువ కాలం భరించలేని పరిస్థితి రావడంతో ఆయా కంపెనీలు అనివార్యంగా ధరలు పెంచాల్సి వస్తోందని ఈ క్రమంలోనే లీటర్‌కు రూ.3 చొప్పున ఇంధన ధరలు పెరిగాయని, ముమ్ముందు ఇంకా పెరగవచ్చని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు.కేంద్ర ప్రభుత్వం మార్చి 27న ఇంధన దిగుమతులపై ఎక్సైజ్ సుంకాన్ని రూ.10 తగ్గించినప్పటికీ, చమురు సంస్థలకు నష్టాల నుంచి ఉపశమనం కలగలేదు. ప్రస్తుత త్రైమాసికంలో ఇంధన కంపెనీల రూ.57,000 కోట్ల నుంచి రూ.58,000 కోట్ల వరకు నష్టాలు భరించాయని ఓ అంచనా. ఏదేమైనా ఇంధన ధరల పెంపు ప్రభావం దేశీయ ద్రవ్యోల్బణంపై చూపించనుంది. రవాణా రంగంపైనా తీవ్ర ప్రభావం పడనుంది. రానున్న రోజుల్లో వాహన రవాణా ఛార్జీలు 2.5 శాతం నుంచి 3 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. వాహనాల్లో వాడే డీజిల్ ఎగ్జాస్ట్ ఫ్లూయిడ్ (రియా) ధరలు ఇప్పటికే 50 శాతానికి పైగా పెరిగాయని, టైర్లు, లూబ్రికెంట్లు, టోల్ ఛార్జీలు, నిర్వహణ వ్యయమూ భారీగా పెరిగిందని గుర్తుచేస్తున్నారు. ట్రక్కుల నిర్వహణ ఖర్చులో సగానికి పైగా డీజిల్ కోసమే ఖర్చవుతుందని వాహన యజమానులు వాపోతున్నారు. ఆ అదనపు ఖర్చుల భారాన్ని వినియోగదారులపై మోపడం తప్ప తమకు మరో దారి కనిపించడం లేదని కుండబద్దలు కొడుతున్నారు. రవాణా చార్జీలు పెరిగితే, ఇక నిత్యావసర వస్తువులు, కూరగాయలు, పండ్ల ధరలు పెరుగుతాయి. క్యాబ్‌లు, ఆటో ఛార్జీలు, లాజిస్టిక్స్ రంగం చార్జీలూ పెరుగుతాయి.

# గొప్ప కలలున్నాయి

(మొదటి పేజీ తరువాయి)

దేశం అవకాశాలకు మారుపేరుగా మారిందన్నారు. సాంకేతికతతోపాటు మానవతా దృక్పథంతో భారత్ ముందుకు సాగుతోందన్నారు.

మన దేశం ఎంత ప్రాచీనమైనదో, అంతే ఆధునికంగా కూడా ఎదుగుతోందని హర్షం వ్యక్తంచేశారు. భారత్‌లోని పూర్వీకుల స్వగ్రామాలతో మళ్లీ అనుబంధం పెంచుకోవాల్సిన సమయం వచ్చిందని ప్రవాస భారతీయులకు సూచించారు. 'అభివృద్ధి చెందిన భారత్'దిశగా సాగుతున్న ప్రయాణంలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. దీనివల్ల మన దేశ శక్తిసామర్థ్యాలు మరింత బలోపేతం అవుతాయని, మీ పెట్టుబడులకు గొప్ప ప్రతిఫలం లభిస్తుందని వెల్లడించారు. 'ఇదీ మోదీ గ్యారంటీ'అంటూ నెదర్లాండ్స్‌లోని భారతీయులకు, భారత మూలాలున్న ప్రజలకు హామీ ఇచ్చారు.

### అద్భుతాలు సృష్టిస్తున్న స్టార్టప్‌లు

"ఈ రోజు మన దేశం చాలా పెద్ద ఎత్తున కలలు కంటోంది. కేవలం మార్పును కాదు.. ఉత్తమమైన మార్పును కోరుతోంది. అత్యంత వేగవంతమైన మార్పు కావాలని ఆకాంక్షిస్తోంది. ఆకాశమే హద్దుగా ఉన్నతస్థాయికి ఎదగాలని యువత భావిస్తోంది. ఇండియాలో స్టార్టప్ వ్యవస్థ బలోపేతం కావడానికి ఇదే అసలు కారణం. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థ ఇండియాలో ఉంది. 2014లో కేవలం నాలుగు యూనికార్న్ సంస్థలు ఉండేవి. ఇప్పుడు వాటి సంఖ్య 125కి చేరుకుంది.

### తులిప్‌లు, తామర పువ్వులు

భారతదేశ ఆకాంక్షలు కేవలం దాని సరిహద్దులకే పరిమితం కాలేదు. ఒలింపిక్స్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వాలని, ప్రపంచ తయారీ కేంద్రంగా ఎదగాలని, హరిత ఇంధన రంగంలో అగ్రగామిగా నిలవాలని, ప్రపంచ వృద్ధికి చోదక శక్తిగా మారాలని తపన పడుతోంది. దేశం నేడు గొప్ప మార్పును వీక్షిస్తోంది. ఇటీవలే ప్రపంచంలో అతిపెద్ద ఏఐ సదస్సును విజయవంతంగా నిర్వహించాం. అంతకంటే ముందు జీ20 సదస్సు జరిగింది. ఇవి కేవలం ఒక్కసారి జరిగిన సంఘటనలు కావు. అతిపెద్ద కార్యక్రమాలు నిర్వహించడం నేటి భారతదేశపు లక్షణంగా, విశ్వాసంగా మారింది. భారత్, నెదర్లాండ్స్ మధ్య బంధం విడదీయరానిది. ఇంధన భద్రత నుంచి జల భద్రత వరకు ఇరుదేశాలు సన్నిహితంగా సహకరించుకుంటున్నాయి. నెదర్లాండ్స్ తులిప్‌లకు, భారత్ తామర పువ్వులకు ప్రసిద్ధి. మూలాలు నీటిలో ఉన్నా, భూమిలో ఉన్నా.. సరైన పోషణతో వృద్ధి చెందగలవని తులిప్, తామర పువ్వులు మనకు సందేశాన్నిస్తున్నాయి. భారత్, నెదర్లాండ్స్ భాగస్వామ్యానికి కూడా ఇదే పునాది.

### ఓటింగ్‌లో కొత్త రికార్డులు గర్వకారణం

అస్సాం, పశ్చిమ బెంగాల్, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో 80 శాతం నుంచి 90 శాతానికిపైగా ఓటింగ్ నమోదయ్యింది. ఎన్నికల ప్రక్రియలో మహిళల భాగస్వామ్యం పెరుగుతోంది. ఓటింగ్‌లో కొత్త రికార్డులు నమోదవుతుండడం గర్వంగా ఉంది. బెంగాల్ చిరుతిండి ఝాల్‌మురీ నెదర్లాండ్స్ దాకా చేరిందో లేదో ఇక్కడి భారతీయులే చెప్పాలి. నేను ఇక్కడికి రాగానే నినాదాలతో నన్ను స్వాగతించిన విధానం అమితంగా ఆకట్టుకుంది" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

### రాజ దంపతులతో మోదీ భేటీ

నెదర్లాండ్స్ రాజు విల్లెమ్--అలెగ్జాండర్, రాణి మక్సిమా దంపతులతో మోదీ సమావేశమయ్యారు. రాయల్ ప్యాలెస్‌లో జరిగిన ఈ భేటీలో భారత్-నెదర్లాండ్స్ సంబంధాలపై చర్చించారు.

### చోళుల రాగి ఫలకాలు భారత్‌కు అప్పగింత

11వ శతాబ్దానికి చెందిన చోళ రాజవంశపు రాగి ఫలకాలను నెదర్లాండ్స్ శనివారం భారత్‌కు అప్పగించింది. భారత ప్రధాని మోదీ, నెదర్లాండ్స్ ప్రధాని రోబ్ జెటెన్ సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. నెదర్లాండ్స్‌లో లీడెన్ ప్లేట్లుగా పిలిచే అనైమంగళం రాగి ఫలకాలను తిరిగి పొందాలని భారత్ 2012 నుంచి ప్రయత్నిస్తోంది. మొత్తం 21 పెద్ద ప్లేట్లు, మూడు చిన్న ప్లేట్లు ఉన్నాయి. బరువు 30 కిలోలు. వీటిపై తమిళ భాషలో అక్షరాలు చెక్కి ఉన్నాయి. రాజరాజ చోళ--1 తన కుమారుడైన రాజరాజ చోళ--2కు చేసిన వాగ్దానం ఇందులో ఉంది. ఈ ఫలకాలను తమిళ చోళ రాజవంశానికి చెందిన అత్యంత ముఖ్యమైన చారిత్రక ఆధారాలుగా పరిగణిస్తున్నారు. భారతదేశం వెలుపల తమిళ వారసత్వపు ముఖ్యమైన కళాఖండాల్లో ఇవి కూడా ఒకటి. ఇవి రాజరాజ చోళ--1 కాలానికి సంబంధించినవని చెబుతున్నారు. చోళుల రాజముద్ర కలిగిన కంచు తీగతో వీటిని కట్టి ఉంచారు. ఇవి శతాబ్దాల క్రితమే చేతులు మారి భారత్ నుంచి నెదర్లాండ్స్‌కు చేరాయి. రాగి ఫలకాలు తిరిగి భారత్‌కు అందడం ప్రతి భారతీయుడికి ఆనందకరమైన క్షణమని మోదీ అభివర్ణించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టుచేశారు. ఇన్నాళ్లూ ఈ రాగి ప్లేట్లను భద్రపర్చినందుకు నెదర్లాండ్స్ ప్రభుత్వానికి, లీడెన్ యూనివర్సిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఒక్కసారి కమిట్ అయితే..

# 2034 వరకు నేనే సీఎం

(మొదటి పేజీ తరువాయి)

వచ్చే ఎన్నికల్లోనే కాదు.. ఆ తర్వాత వచ్చే ఎన్నికల్లో కూడా గెలిపించే బాధ్యత తనదేనని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పకనే చెప్పారు. ఒక న్యూస్ పోర్టల్ నిర్వహించిన ఒక కాంక్లేవ్ లో రేవంత్ రెడ్డి తాజాగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన రాజకీయం గురించి తెలంగాణాలో కాంగ్రెస్ గురించి చెప్పారు. కాంగ్రెస్ గెలుస్తుందని మళ్ళీ మళ్ళీ కూడా విజయం తమదే అని ధీమా వ్యక్తం చేశారు. ఇక తాను జాతీయ రాజకీయాల్లోకి వెళ్ళేది 2034 అని ఆయన చెప్పారు. అంటే మరో టెర్మ్ కూడా తానే తెలంగాణాకు సీఎంగా ఉంటాను అని చెప్పకనే చెప్పారు అన్న మాట. తెలంగాణా ఎన్నికలు 2028లో జరుగుతాయి. ఆ తరువాత మళ్ళీ 2033లో జరుగుతాయి. రేవంత్ రెడ్డి చెప్పేది ఏంటి అంటే 2034 లో కూడా కాంగ్రెస్ తెలంగాణాలో అధికారంలో ఉంటుందని. ఆ విధంగా కాంగ్రెస్ ని గెలిపించిన తరువాత తాను జాతీయ రాజకీయాల్లోకి అడుగు పెడతాను అని అంటున్నారు. అంటే తెలంగాణాలో కాంగ్రెస్ హ్యాట్రిక్ కొడుతుందని రేవంత్ రెడ్డి గాఢంగా నమ్ముతున్నారు అన్న మాట. అందులో రెండు సార్లు తానే సీఎం అవుతాను అని కూడా ఆయన బలంగా విశ్వసిస్తున్నారు అన్న మాట. తెలంగాణా కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి గత రెండున్నరేళ్ళగా కొనసాగుతున్నారు. ఆయనకు మరో సగం కాలం పైగా అధికారం చేతిలో ఉంది. ఇక కాంగ్రెస్‌లో ఆయన మంచి పట్టు సాధించారు. కాంగ్రెస్ వంటి మహా సముద్రంలో రేవంత్ రెడ్డి తనదైన రాజకీయ వ్యూహాలతో అందరినీ కలుపుకుని పోతున్నారు. ఇక రేవంత్ రెడ్డి జాతీయ స్థాయిలోనూ తన ప్రభావాన్ని చూపిస్తున్నారు. తాజాగా జరిగిన కేరళం ఎన్నికల్లో కూడా ఆయన కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రచారం చేసి అక్కడ యూడీఎఫ్ విజయం సాధించడంలో భాగం అయ్యారు. ఢిల్లీలో పార్టీ తరఫున జరిగే కార్యక్రమాలలో కూడా ఆయన కనిపిస్తూ ఉంటారు. అలాంటి రేవంత్ రెడ్డికి జాతీయ రాజకీయాల మీద మోజు ఉందా అంటే కచ్చితంగా ఉంటుంది. మరి ఆయన జాతీయ రాజకీయాలలో ప్రవేశం ఎపుడు అన్న ప్రశ్నలకు ఆయనే జవాబు చెప్పారు. ఇక రేవంత్ రెడ్డి తరచూ మరో మాట కూడా అంటూ ఉంటారు. తాను రాజకీయాల్లో మరో ఇరవై ఏళ్ళ పాటు కొనసాగుతాను అని. అందులో పదేళ్ళు రాష్ట్ర రాజకీయాలకు అంకితం చేస్తే మరో పదేళ్ళు జాతీయ స్థాయి రాజకీయాలకు అన్న మాట. ఈ విధంగా లెక్క చూసుకుని మరీ రేవంత్ రెడ్డి టార్గెట్లు పెట్టుకున్నారని అంటున్నారు. తెలంగాణాలో కాంగ్రెస్ కచ్చితంగా గెలుస్తుందని ఆయన చెప్పడం వెనక ఆయన ధీమా వెనక కూడా కచ్చితమైన రాజకీయ సమీకరణలు పక్కా లెక్కలూ ఉన్నాయని అంటున్నారు. బీఆర్ ఎస్ లో ఇబ్బందులు బీజేపీ పూర్తిగా ఎదగలేకపోవడం వంటివి కూడా కాంగ్రెస్ కి కలసి వస్తాయని ఆయన విశ్లేషించుకున్నట్లుగా తెలుస్తోంది. మొత్తానికి రానున్న కాలంలో దేశానికి రాహుల్ ప్రధాని అవుతారని కూడా నమ్మకంగా ఉన్న రేవంత్

# జైలుకు బండి భగీరథ్

(మొదటి పేజీ తరువాయి)

మేడ్చల్‌లోని న్యాయమూర్తి ఎదుట హాజరుపర్చగా 14 రోజుల రిమాండ్ విధించారు. భగీరథ్‌ను పోలీసులు రాత్రి 12 గంటల సమయంలో చర్లపల్లి జైలుకు తరలించారు.

### రోజంతా ఉత్కంఠ..

పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఈ నెల 8న పోక్సో కేసు నమోదైనప్పటి నుంచి భగీరథ్ పరారీలోనే ఉన్నాడు. శనివారం ఉదయం అతను లొంగిపోతాడని ఒకవైపు ప్రచారం జరుగుతుండగానే... పోలీసులు హైదరాబాద్, కరీంనగర్‌లలోని వివిధ ప్రాంతాల్లో ఐదు బృందాలతో గాలించారు. బంజారాహిల్స్ సాగర్ సొసైటీలోని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఇంట్లోనూ తనిఖీ చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. నిందితుడు లేకపోవడంతో గంట తర్వాత పోలీసులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. విదేశాలకు పారిపోయే అవకాశముందనే అనుమానంతో పోలీసులు లుకౌట్ సర్క్యులర్ జారీ చేయడం ఉత్కంఠకు దారితీసింది. భగీరథ్‌పై కేసు నమోదైన మరుసటి రోజు నుంచే అతని ఫోన్ స్విఛాఫ్ కావడంతో కాల్‌డేటా రికార్డులను పోలీసులు పరిశీలించారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, యూసుఫ్‌గూడ ప్రాంతాల్లో ఉండే స్నేహితులతో చివరగా మాట్లాడినట్లు గుర్తించి శనివారం ఆయాచోట్ల వెతికారు. మరో ప్రత్యేక బృందం కరీంనగర్‌లోని భగీరథ్ ఇంటితోపాటు అతని మేనమామ వంశీకృష్ణ, స్నేహితులు, భాజపా కార్యకర్తల ఇళ్లలో తనిఖీ చేసినా ఫలితం కనిపించలేదు. మరోవైపు సాయంత్రం సమయంలో సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని అన్ని ఠాణాల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఆదేశాలు జారీ చేయడంతో ఎక్కడైనా లొంగిపోవచ్చని భావించారు. ఈ క్రమంలోనే రాత్రి బండి సంజయ్ ప్రకటన వెలువరించడం... లొంగిపోవడం... మరోవైపు పోలీసులు అరెస్టు చేసినట్లు ప్రకటించడం వెన్వెంటనే జరిగిపోయాయి. రాత్రి 9 గంటల సమయంలో నాలుగు కార్లలో ఇద్దరు న్యాయవాదుల్ని వెంటబెట్టుకుని భగీరథ్ నేరుగా పేట్‌బషీరాబాద్ ఠాణాకు వెళ్లినట్లు కొన్ని ఫోటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి.

### ఠాణా ముందు భారీ బందోబస్తు

భగీరథ్ లొంగిపోతాడనే సమాచారంతో... సైబరాబాద్ కమిషనరేట్ ప్రధాన కార్యాలయం, పేట్‌బషీరాబాద్ ఠాణాల దగ్గర పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. భగీరథ్ తరఫున న్యాయవాది ఒకరు స్టేషన్‌కు రావడంతో నిందితుడు కచ్చితంగా వస్తాడని అంచనా వేశారు. భగీరథ్‌ను బండి సంజయ్ వెంటబెట్టుకుని స్వయంగా స్టేషన్‌కు వస్తారనీ ప్రచారం జరిగింది. ముందు జాగ్రత్తగా పోలీసులు ఠాణా గేటు ముందు బారికేడ్లు ఏర్పాటు చేశారు. కేసు పంచనామా కోసం తహసీల్దార్ కార్యాలయానికి చెందిన రికార్డు అసిస్టెంట్ బాలప్రసాద్‌ను మేడ్చల్ ఏసీపీ శంకర్‌రెడ్డి పిలిపించడంతో.. బండి భగీరథ్ పోలీస్ స్టేషన్‌కు వస్తాడని అంతా అంచనా వేశారు.

### మేజిస్ట్రేట్ ఎదుట బాధితురాలి వాంగ్మూలం

ఈ కేసులో పోలీసులు బీఎన్ఎస్ సెక్షన్ 183 ప్రకారం... జడ్జి సమక్షంలో బాధితురాలి వాంగ్మూలం సేకరించారు. శనివారం ఉదయం పోలీసులు ఆమెను మేడ్చల్ కోర్టుకు తీసుకెళ్లి అక్కడే ఈ ప్రక్రియ పూర్తి చేశారు. పోక్సో కేసుల్లో న్యాయమూర్తి ముందు ఇచ్చే వాంగ్మూలం ఎంతో కీలకం. కేసు దర్యాప్తు దీని మీదే ఆధారపడి ఉంటుంది. ఈ వాంగ్మూలాన్ని వీడియో రికార్డింగ్ చేసి భద్రపరుస్తారు. బాధితురాలు కోర్టు విచారణకు వెళ్లాల్సిన అవసరం లేకుండా దీన్నే ఆధారంగా భావిస్తారు. ఫిర్యాదుదారు అయిన బాధితురాలి తల్లి వాంగ్మూలాన్ని కూడా రికార్డు చేశారు.

### 14 మంది యూట్యూబర్లపై కేసు

ఈ కేసులో మైనర్ అయిన బాధితురాలిపై యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ఇతర సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేసిన 14 మంది మీద పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదయ్యాయి. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ రాజారెడ్డి ఫిర్యాదుతో ఈ



కేసులు నమోదయ్యాయి. మరో 27 మంది యూట్యూబర్ల మీద పోలీసులకు ఫిర్యాదులు అందాయి.

### చట్టంపై గౌరవంతో భగీరథ్‌ను అప్పగించా
### కేంద్ర మంత్రి బండి సంజయ్

హైదరాబాద్: తన కుమారుడు భగీరథ్‌పై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో చట్టంపై ఉన్న గౌరవంతో అతడిని న్యాయవాదుల ద్వారా పోలీసులకు అప్పగించినట్లు కేంద్ర మంత్రి బండి సంజయ్ శనివారం రాత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. అందులోని వివరాల మేరకు... "నేను ఇంతకుముందే చెప్పా. చట్టం ముందు నా బిడ్డైనా, సామాన్యుడైనా సమానమే. మా అబ్బాయి ఏ తప్పూ చేయలేదని పదేపదే చెబుతున్నాడు. వాస్తవానికి ఫిర్యాదు రాగానే అతన్ని స్టేషన్‌లో అప్పగిద్దామనుకున్నా. లాయర్లను సంప్రదించి మా వద్ద ఉన్న ఆధారాలను వారి ముందుంచాడు. వాటిని చూసి కేసు కొట్టేస్తారని, బెయిల్ తప్పకుండా వస్తుందని న్యాయవాదులు చెప్పారు. అందుకే కొంత జాప్యం జరిగింది. ఇప్పటికీ బెయిల్ వస్తుందనే లాయర్లు చెబుతున్నారు. సోమవారం కోర్టు ఉత్తర్వులు వెలువడే అవకాశమున్నప్పటికీ, ఇంకా జాప్యం చేయడం సరికాదనే ఉద్దేశంతో నేను మా అబ్బాయిని తీసుకొచ్చి విచారణ కోసం లాయర్ల ద్వారా పోలీసులకు అప్పగించా" అని బండి సంజయ్ వివరించారు.

# ప్రాణాంతక వ్యసనంపై ప్రభుత్వపు అసంబద్ధ పోరాటం

- ప్రాణాలు కాపాడే మందులపై ఆంక్షలు ఎవరి కోసం?

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) మే 16**



భారతదేశం ప్రస్తుతం ఒక విచిత్రమైన మరియు ప్రమాదకరమైన ఆరోగ్య సంక్షోభం దిశగా అడుగులు వేస్తోంది. దేశవ్యాప్తంగా దాదాపు 270 మిలియన్ల మంది పొగాకు మహమ్మారి కోరల్లో చిక్కుకుని ఉండగా, ప్రతిరోజూ సుమారు 3,500 మంది భారతీయులు, క్యాన్సర్ వంటి భయంకరమైన వ్యాధులతో మృత్యువాత పడుతున్నారు. ఈ అంకెలు మనల్ని భయపెడుతున్నా, ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు మాత్రం బాధితులకు ఆశనిపాతంగా మారుతున్నాయి.డ్రగ్స్ టెక్నికల్ అడ్వైజరీ బోర్డ్, ఇటీవల చేసిన ప్రతిపాదనలు పొగాకు విముక్తి కోసం పోరాడుతున్న సామాన్యుడి వెన్నులో వణుకు పుట్టిస్తున్నాయి. పొగాకు మానేయడానికి సహాయపడే నికోటిన్ లోజెంజెస్‌ను సాధారణ విక్రయాల నుంచి తొలగించి, వాటిని కేవలం ఫార్మసీలకు, అదీ డాక్టర్ ప్రిస్క్రిప్షన్ ఉంటేనే దొరికేలా పరిమితం చేయాలని చూడటం ఒక దారుణమైన వైఫల్యంగా కనిపిస్తోంది.ప్రభుత్వం చెబుతున్న కారణం ఏమిటంటే, ఈనికోటిన్ మాత్రలకు యువత అలవాటు పడే ప్రమాదం ఉంది. అయితే, ఈ వాదన వెనుక ఉన్న డొల్లతనం స్పష్టంగా కనిపిస్తోంది. దేశంలోని ఏ మూలకు వెళ్ళినా,చివరకు కుగ్రామాల్లో కూడా మనిషిని నిలువునా దహించే సిగరెట్లు, బీడీలు, గుట్కాలు ఏనియంత్రణ లేకుండా, ఏవయస్సు వారికైనా బహిరంగంగా దొరుకుతున్నాయి. ప్రాణాలను తీసే విషపూరిత పదార్థాలు పాన్ షాపుల్లో విచ్చలవిడిగా లభిస్తుంటే,ఆ వ్యసనం నుంచి బయటపడేయడానికి తోడ్పడే మందులపై మాత్రం కఠినమైన ఆంక్షలు విధించడం ఎంతవరకు సమంజసం? ఇది ప్రాణాలు కాపాడాల్సిన వ్యవస్థే స్వయంగా తన పౌరుల మనుగడను,దెబ్బతీస్తున్నట్లుగా అనిపిస్తోంది. ఈనిర్ణయం వల్ల నికోటిన్ విముక్తి కోసం ప్రయత్నిస్తున్న సామాన్య పౌరుడు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని పేదవాడు మళ్ళీ పొగాకు వైపు మళ్ళే ప్రమాదం ఉంది.గ్రామీణ భారతంలో పొగాకు వినియోగం ఒక సామాజిక సమస్యగా మారింది. అక్కడ 43 శాతం మంది పురుషులు పొగాకుకు బానిసలయ్యారు. అక్షరాస్యత తక్కువగా ఉండి, కాయకష్టం చేసే ఈ వర్గాలకు సరైన కౌన్సెలింగ్ కేంద్రాలు కానీ, వైద్య సదుపాయాలు కానీ అందుబాటులో లేవు. దేశవ్యాప్తంగా 27 కోట్ల మంది వినియోగదారులు ఉంటే, వారి కోసం కేవలం 600 పొగాకు విముక్తి కేంద్రాలు మాత్రమే ఉన్నాయి. అంటే ప్రతి 20 లక్షల మందికి ఒక కేంద్రం కూడా సరిగ్గా లేదు. ఇలాంటి పరిస్థితుల్లో, పొగాకు మానేయాలని, నిర్ణయించుకున్నవ్యక్తికి అందుబాటులో ఉన్న ఏకైక ఆయుధం ఈ నికోటిన్ మాత్రలు.ఇప్పుడు వాటిని కూడా "లైసెన్స్ ఫార్మసీ" మరియు "ప్రిస్క్రిప్షన్" అనే అడ్డంకుల మధ్య బంధిస్తే, ఒక గ్రామీణ కూలీ తన కూలిని పోగొట్టుకుని, కిలోమీటర్ల దూరంలో ఉన్న పట్టణానికి వెళ్లి, డాక్టర్ అనుమతితో మందులు కొనుక్కునే ఓపిక, స్తోమత కలిగి ఉంటాడా అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న.నిజానికి, పొగాకు నియంత్రణ అనేది యువతను రక్షించడం మరియు అలవాటు పడిన వారిని విముక్తి చేయడం అనే రెండు పార్శ్వాల మీద సమానంగా దృష్టి సారించాలి. కానీ ప్రస్తుత ప్రతిపాదన కేవలం యువత ఆకర్షణ అనే ఒకే అంశాన్ని భూతద్దంలో చూపిస్తూ,దశాబ్దాలుగా పొగాకుకు బానిసలైన కోట్లాది మందిని విస్మరిస్తోంది. విదేశాల్లో, ఉదాహరణకు ఆస్ట్రేలియా వంటి దేశాల్లో, ఫార్మసిస్ట్ పర్యవేక్షణలో ప్రిస్క్రిప్షన్ లేకుండానే ఇలాంటి సహాయక మందులు అందిస్తున్నారు.కానీ భారతదేశంలో మాత్రం విప్లవాత్మక మార్పులు తెస్తామంటున్న ప్రభుత్వం, ఉన్న అవకాశాలను కూడా హరిస్తోంది. ఒక వ్యక్తి పొగాకు మానేయడం వల్ల ఆ కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకుంటుంది. పేద కుటుంబాలు తమ ఆదాయంలో అధిక భాగాన్ని పొగాకు కోసం ఖర్చు చేస్తున్నాయని విశ్లేషణలు చెబుతున్నాయి. మరిఈ దోపిడీని ఆపాల్సిన ప్రభుత్వం, ఆవ్యసనాన్ని మాన్పించే మందులను సామాన్యుడికి,అందుబాటులో లేకుండా చేయడం అన్యాయం.యువత ఈ లోజెంజెస్‌కు అలవాటు పడకుండా ఉండటానికి కఠినమైన వయస్సు నిర్ధారణ పరీక్షలు విక్రయ కేంద్రాల వద్దే అమలు చేయాలి. అది వదిలేసి, అసలు మందునే మార్కెట్ నుంచి మాయం చేయాలని చూడటం "గాయానికి చికిత్స చేయాల్సింది పోయి,కాలునే నరికేయడం" లాంటిది. ప్రభుత్వపు ఆశయం పొగాకు రహిత సమాజం అయితే, మొదట పాన్ షాపుల్లో దొరికే విషపూరిత పొగాకు ఉత్పత్తులపై కఠినమైన చర్యలు తీసుకోవాలి.పొగాకు మానేయడం అనేది ఒక మానసిక మరియు శారీరక యుద్ధం. ఆ యుద్ధంలో పోరాడుతున్న పౌరుడికి ఆయుధాలు,అందించాల్సిందిపోయి,వాటిని దూరం చేయడం ప్రభుత్వపు అసమర్థతకు పరాకాష్ఠ.ఈ అసంబద్ధ నిబంధనలను పునఃసమీక్షించి,నికోటిన్ లోజెంజెస్‌ను,సులభంగా అందుబాటులో ఉంచకపోతే, పొగాకు రహిత భారతం అనేది కేవలం ప్రకటనలకే పరిమితమైన నినాదంగా బి మిగిలిపోతుంది.ఆత్మనిర్భర్ భారత్ అంటే ప్రజలు తమ ప్రాణాలను తామే కాపాడుకోవడానికి మార్గాలు వెతుక్కోవడం కాదు, వారికి ప్రభుత్వం అండగా నిలవడం.

**వెంక గారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్**
**9848559863**



## సీనియర్ పాత్రికేయునికి మంత్రి అడ్లూరి పరామర్శ

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి), మే 16:**

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గ కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయులు సురేందర్ కుమార్ ను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం ఉదయం సికింద్రాబాద్ లోని యశోద ఆసుపత్రి లో పరామర్శించారు. సురేందర్ కుమార్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరగా ఇటీవల వైద్యులు శస్త్ర చికిత్స చేశారు. ఆసుపత్రిలో సురేందర్ కుమార్ ను పరామర్శించిన మంత్రి అడ్లూరి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పాత్రికేయునిగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అనేక సంవత్సరాలుగా సేవలందిస్తున్న సురేందర్ కుమార్ త్వరగా కోలుకోవాలని మంత్రి అడ్లూరి ఆకాంక్షించారు.



## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి తెలంగాణ ఉద్యమకారుల సంఘం తరుపున కృతజ్ఞతలు

**(పగడాల రామారావు ప్రజా తీర్పు గార్లమండల ప్రతినిధి) మే 16**

గార్ల స్థానికమండల కేంద్రంలో శనివారం ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి , రాష్ట్ర ప్రభుత్వానికి కమిటీ వేసినందుకు తెలంగాణ ఉద్యమకారుల సంఘం తరపున కృతజ్ఞతలు చెప్పారు . ఉద్యమకారుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఉద్యమకాలను గుర్తించి వారి యొక్క త్యాగాలను వృధా కాకుండా అమరవీల కుటుంబాలకు మరియు ఉద్యమంలో అంగవైకల్యం అదేవిధంగా జైలు జీవితం గడిపినవారు కేసు తీవ్రతను బట్టి ఉద్యమకారులందరికీ రాష్ట్ర ప్రభుత్వం గతంలో హామీ ఇచ్చిన ప్రకారం ప్రతి ఒక్క ఉద్యమకారుని కుటుంబానికి న్యాయం చేకూరాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ కోళ్ల కుమార్ గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ పిల్లల మరి వీరస్వామి నియోజకవర్గ నాయకులు మోతుకూరి విద్యాసాగర్ షైక్ యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు



## శ్రమశక్తి అవార్డు గ్రహీత ఈదునూరి పర్వతాలకు ఘన సన్మానం

**గోదావరిఖని, మే 16,(ప్రజాతీర్పు):**

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శ్రమశక్తి అవార్డు గ్రహీత, తెలంగాణ ఉద్యమ నాయకుడు ఈదునూరి పర్వతాలు గారికి ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయనను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కన్వీనర్ పెగడపల్లి నారాయణ భవాని మాట్లాడుతూ, కార్మిక వర్గ హక్కుల కోసం ఈదునూరి పర్వతాలు చేసిన సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లో విస్తృతంగా చాటిచెప్పే నిజమైన అంబేద్కర్ వాదిగా ఆయన గుర్తింపు పొందారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, ఎన్‌టీపీసీ పట్టణ గౌరవాధ్యక్షుడు పుల్లూరి నాగభూషణం, ఎన్‌టీపీసీ పట్టణ అధ్యక్షుడు దొమ్మటి శేఖర్, అంబేద్కర్ వాది పెగడపల్లి శ్రీనివాస్, ఎన్‌టీపీసీ ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి రేవెల్లి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా నాయకులు ఈదునూరి పర్వతాలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమాజ సేవలో ఆయన మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.



## ప్రభుత్వ భూములను ఆక్రమమిస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటాం

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- 48 ఎకరాల భూముల స్వాధీనం

**(జంగ మహేందర్, ప్రజా తీర్పు, ధర్మారం ) మే 16**

ధర్మారం మండలం నర్సింగాపూర్ గ్రామ శివారులోని సర్వే నెం.273లో అక్రమంగా ఆక్రమించుకున్న 48 ఎకరాల ప్రభుత్వ భూమిని తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకున్నట్లు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. మొత్తం 130 ఎకరాల ప్రభుత్వ భూమిలో 59 ఎకరాలు కాస్తులో ఉండగా, అందులో 23 మంది రైతులు అసైన్మెంట్ కమిటీ అనుమతి లేకుండా సుమారు 48 ఎకరాలను రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయించుకుని సాగు చేస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. ల్యాండ్ ఎన్క్రోచ్మెంట్ యాక్ట్-1905 ప్రకారం నోటీసులు జారీ చేసి విచారణ నిర్వహించిన అనంతరం, వారి పట్టాదారు హక్కులు చెల్లవని నిర్ధారించి తహశీల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో భూమిని స్వాధీనం చేసుకుని గట్లు చదును చేసినట్లు వెల్లడించారు. ప్రభుత్వ భూముల ఆక్రమణ చట్టరీత్యా శిక్షార్హమని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఎవరైనా ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించి ఉంటే స్వచ్ఛందంగా అప్పగించాలని, లేనిపక్షంలో అక్రమ పట్టాలను రద్దు చేసి క్రిమినల్ చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.



## జగిత్యాల లో ఘనంగా "ఆర్ట్,క్రాఫ్ట్ & కల్చరల్ సెలబ్రేషన్స్"

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మే 16...**

99 రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా శనివారం విద్యా వారోత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంగా జగిత్యాల జిల్లాలో జిల్లా కేంద్రంలోని డిసీఈబీ హాలు నందు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల నుండి ఎంపిక చేయబడిన విద్యార్థులు మరియు ఉపాధ్యాయులచే తయారుచేయబడిన ఆర్ట్ , క్రాఫ్ట్ కి సంబంధించిన కళాఖండములు, వస్తువులు, చిత్రలేఖనానికి సంబంధించిన పటాలు, అల్లికల వస్తువులు, హ్యాండీక్రాఫ్ట్స్ , జనుముతో తయారుచేసిన వస్తువులు, పర్యావరణహితకారి కాగితంతో తయారుచేసిన బొమ్మలు ప్రదర్శించారు. ఇట్టి కార్యక్రమానికి గౌరవనీయులైన విద్యాశాఖ అధికారి కే రాము హాజరై విద్యార్థులు, ఉపాధ్యాయులు తయారుచేసిన ,ప్రదర్శించిన వస్తువులను చూసి ముగ్దులయ్యారు. వారి ప్రతిభను, నైపుణ్యాన్ని కొనియాడారు. వెంట స్థానిక వార్డు కౌన్సిలర్ శ్రీ బోయినపల్లి సంపత్ రావు గారు విద్యార్థులు తయారు చేసిన వస్తువులను సందర్శిస్తూ అద్భుతమైన ప్రదర్శన అని పిల్లల్లో ఉన్నటువంటి సృజనాత్మకత వెలికి తీయడం మంచి విషయమని, విద్యార్థులు ఇంకా భవిష్యత్తులో ఎక్కువగా సృజనాత్మకతతో తయారు చేసేందుకు కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపినారు. ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులను గుర్తించి వారికి మెమొంటోలు ఇచ్చి అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి .ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నుంచి పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రశంసా పత్రాన్ని గౌరవ డిఇఓ గారు అందజేసినారు. ఇట్టి కార్యక్రమంలో డిసిఇబి సెక్రెటరీ మురళీ మనోరా చారిగారు , పి అర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యల్లా అమర్నాథ్ రెడ్డి,టిఎస్జీవో సంఘ బాధ్యులు సుగుణాకర్ గారు, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు, వివిధ మండలాల ఉపాధ్యాయులు విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాలలో రాణించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్


**(వి.వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మే 16**



విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాలలో రాణించాలని జిల్లా మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో విద్యా వారోత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన కళలు, హస్త కళలు, సాంస్కృతిక దినోత్సవ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో విద్యా వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కోలాటం, తోలుబొమ్మలాట, బొమ్మల ప్రదర్శన, పేరిణి శివతాండవం, ఒగ్గు కథ, లంబాడి/ఆదివాసి నృత్యం, చిత్రలేఖనం, హస్తకళలు వంటి అంశాలలో విద్యార్థులు ఆసక్తి కలిగి ఉండాలని, కళలతో పాటు క్రీడా రంగంలో రాణించాలని తెలిపారు. వివిధ రంగాలలో నైపుణ్యత సాధించడం ద్వారా నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ అలవడతాయని, టీం వర్క్ పై అవగాహన కలుగుతుందని తెలిపారు. ఏ రంగంలో అయినా గెలుపు, ఓటములు ముఖ్యం కాదని ప్రయత్నించడం మొదటి విజయమని తెలిపారు. వేసవిలో విద్యార్థుల కొరకు ప్రత్యేక వేసవి శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, వివిధ అంశాలలో విద్యార్థులకు శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## మృతుడి కుటుంబానికి రూ.20 లక్షల బీమా చెక్కు అందజేత

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే, ప్రజా తీర్పు భైంసా) మే 16**



మృతుడి కుటుంబానికి రూ.20 లక్షల బీమా చెక్కు అందజేత ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్‌లో జీపీఏఐ పథకం ద్వారా మృతుడి కుటుంబానికి రూ.20 లక్షల బీమా చెక్కును దేగాం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ప్రాంతీయ మేనేజర్ సోనియా శనివారం అందజేశారు. బ్యాంకులో జరిగిన కార్యక్రమంలో భైంసా మండల పరిధిలోనివాలేగాం గ్రామానికి చెందిన.మృతుడి కుటుంబానికి రూ.20 లక్షల బీమా చెక్కు అందజేత ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్‌లో జీపీఏఐ పథకం ద్వారా మృతుడి కుటుంబానికి రూ.20 లక్షల బీమా చెక్కును దేగాం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ప్రాంతీయ మేనేజర్ సోనియా శనివారంఅందజేశారు.బ్యాంకులో జరిగిన కార్యక్రమంలో భైంసా మండల పరిధిలోని వాలేగాం గ్రామానికి చెందిన బొడిగంవార్ చంద్రశేఖర్ (49), బ్యాంకులో ఖాతాతో పాటు ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ జీపీఏఐ పథకంలో బీమా తీసుకున్నాడు.ఇటీవల ఆయన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో నామినీగా ఉన్న బొడిగంవార్ సుశీలకు బీమా నగదు రూ.20 లక్షల చెక్కును బ్యాంకు అధికారులు అందజేశారు.ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ జీవితంలో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందో ఎవరికీ తెలియదని,అలాంటి సమయంలో కుటుంబానికి అండగా నిలిచేది బీమా పథకాలేనని అన్నారు. చిన్నమొత్తంలో ప్రీమియం చెల్లించుకుంటే పెద్ద మొత్తంలో కుటుంబానికి భరోసా లభిస్తుందన్నారు. ప్రతిఒక్క ఖాతాదారుడు, బీమా చేయించుకుంటే వారి కుటుంబానికి ఆర్థిక భరోసా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాంమ్లె,తెలంగాణ గ్రామీణ బ్యాంక్ శాఖ మేనేజర్ సోనియా,బ్యాంక్ ఫీల్డ్ అధికారి ఉదయ్,బ్యాంక్ ప్రాంతీయ మేనేజర్ ఆర్ యం మేనేజర్ నవీన్,బ్యాంక్ ఎస్ ఎం బి విలాస్,సిఎస్ఎం సుధీర్, దేగం గ్రామ సర్పంచ్ సుష్మా రెడ్డి,మాజీ సర్పంచ్ శ్యామ్ రావు పటేల్,మాజీ ఎంపిటిసి మాణిక్ రావు,వార్డ్ మెంబర్ దిగంబర్ పటేల్, ఐకెపి వివోఏ లక్ష్మి, చిన్ను ఐకెపిఅధ్యక్షురాలు,పద్మ కార్యదర్శి,ప్రియాంక కోశాధికారి,మారుతి, పటేల్,కదం మారుతి,ఆకాష్ బ్యాంకుఖాతాదారులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం తూకంలో జాప్యం చేయడం సరికాదు

- బిజెపి ధర్మపురి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు యాదవ్
- పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన బిజెపి నాయకులు

**( ఎలుక భగవాన్ యాదవ్,ప్రజాతీర్పు, ఎండపల్లి), మే 16:**



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని ముంజంపల్లి, మారేడుపల్లి, సూరారం, పాతగూడూర్, రాజారాంపల్లి గ్రామాల్లో బిజెపి ధర్మపురి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు యాదవ్ రైతులతో కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రాంబాబు యాదవ్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో జాప్యం, కొనుగోలు చేసిన ధాన్యం రవాణా చేయడానికి లారీలు అందుబాటులో లేకపోవడం చాలా బాధాకరమని, వరి పంట అంచనా వేయడంలో ప్రభుత్వ వైఫల్యం తోనే ఈ దుస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం ఆరబోసి ఇరవై రోజులుగా ఎదురు చూస్తున్నారని, రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు పూర్తి చేస్తున్నామని ప్రభుత్వం ప్రకటనలకు మాత్రమే పరిమితమైందని, వాస్తవంగా ప్రభుత్వ మాటలు కార్యరూపం దాల్చడం లేదని ఆరోపించారు. సక్రమంగా ధాన్యం కొనుగోలు చేసినట్లయితే కొనుగోలు కేంద్రాల్లో ఎక్కడ ఆరబోసిన ధాన్యం కుప్పలు అక్కడే ఎందుకు పేరుకపోయాయని ప్రశ్నించారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి యుద్ధ ప్రాతిపదికన ధాన్యం తూకం చేపట్టి, సరిపడా లారీలు లేకుంటే గ్రామాల్లోని ట్రాక్టర్లను వినియోగించుకోవాలని అన్నారు. ఆయన వెంట మందపల్లి శ్రీనివాస్,బైరం హరీష్ కట్కూరి రాజు, వెంకటేష్, ఆయా గ్రామాల రైతులు తదితరులున్నారు.




# పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై సీపీఐ నిరసన

### ఆటో ట్రాలీని తాళ్లతో లాగుతూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన

**గోదావరిఖని, మే 16,(ప్రజా తీర్పు):**

పెట్రోల్, డీజిల్ ధరల పెంపును నిరసిస్తూ సీపీఐ రామగుండం నగర సమితి ఆధ్వర్యంలో శనివారం గోదావరిఖని చౌరస్తాలో వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆటో ట్రాలీని తాళ్లతో లాగుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ నగర కార్యదర్శి కే. కనకరాజ్, కార్పొరేటర్ మార్కపూరి సూర్య మాట్లాడుతూ ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన బీజేపీ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పొదుపు మంత్రం చెప్పిన కొద్ది రోజులకే పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడం సామాన్య ప్రజలపై భారంగా మారిందని విమర్శించారు. ఇంధన ధరల పెరుగుదలతో నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగి ప్రజలపై అదనపు ఆర్థిక భారం పడుతోందన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ముందు దేశంలో చమురు, గ్యాస్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావం పెద్దగా లేదని చెప్పిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ధరలు ఎందుకు పెంచిందని ప్రశ్నించారు. వెంటనే పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మాటేటి శంకర్, తొడుపునూరి రమేశ్‌కుమార్, అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై. లెనిన్, నాయకులు గొడిశల నరేశ్, కరీం, చంద్రశేఖర్, సుధీర్, జగన్, ఆసాల నవీన్, కొమ్ము రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సాధికారత లక్ష్యంగా ముందుకు..

### రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) మే16**

జగిత్యాల జిల్లా పెగడపల్లి మహిళల ఆర్థిక సాధికారత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం సుద్దపల్లి, దోమలకుంట గ్రామాల్లో మహిళా సంఘాల వీఓ భవనాలకు మంత్రి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ముందుకు సాగుతున్నారని అన్నారు. మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని లక్ష్యంతో మహిళా శక్తి పథకం ద్వారా రుణాలు అందజేసి వారి ఆర్థిక ఎదుగుదలకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి తెలిపారు. సుద్ధపల్లి గ్రామంలో రూ. 20 లక్షల అంచనా వ్యయంతో వీఓ భవనం, దోమలకుంట గ్రామంలో రూ. 10 లక్షల అంచనా వ్యయంతో వీఓ భవనానికి శంకుస్థాపన చేశామని మంత్రి తెలిపారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లోని మహిళా సంఘాలకు వివో భవనాలు నిర్మాణం చేస్తామని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీని అరికట్టాలి

**జమ్మికుంట మే 16 ప్రజాతీర్పు**



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జమ్మికుంట మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంఈఓ హేమలత కి ఫీజులను నియంత్రణ చట్టం అమలు చేయాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గజ్జల శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల నియంత్ర చట్టం లేకపోవడం వల్ల యాజమాన్యాలు వారి ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రుల దగ్గర నుండి ఫీజుల దోపిడి చేస్తున్న పరిస్థితి జిల్లాలో నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రైవేట్ విద్య రాష్ట్రంలో లేకుండా చేస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను వారి ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు ప్రారంభిస్తున్న పరిస్థితి రాష్ట్రంలో నెలకొంది. తల్లిదండ్రులను హొడింగులు, సోషల్ మీడియాలో ప్రచారాలు చేస్తూ తల్లిదండ్రులను ఆకర్షించడం జరుగుతుంది. నూతన పాఠశాలలు అనుమతులు లేకుండా జిల్లాలో చాలావరకు అపార్ట్మెంట్లలో ప్రారంభిస్తున్న పరిస్థితి కనిపిస్తుంది కావున తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేయడం జరుగుతుంది. అదేవిధంగా ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని అన్నారు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు లేక చాలా మంది విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్య శాఖ అధికారి ప్రత్యక్ష పర్యవేక్షణ చేయాలి. ఫీజుల నియంత్రణ చట్టం అమలు కై ప్రతెక్య శ్రద్ధ తీసుకోవాలి అని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎండి సిద్ధిక్, నాయకులు శివకుమార్ సన్నీ తదితరులు పాల్గొన్నారు.



# "ఆరోగ్యమే మహాభాగ్యం" మెగా హెల్త్ క్యాంప్

**(పగడాల రామారావు ప్రజా తీర్పు బయ్యారం మండల ప్రతినిధి) మే 16**

బయ్యారం స్థానిక మండల పరిధివెంకట్రాంపురం గ్రామ పంచాయతీ లో ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా శనివారంహైస్కూల్ ప్రాంగణంలో టీబి ముక్త్ భారత్ యోజన పథకం కింద మెగా హెల్త్ క్యాంపును నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో గ్రామ ప్రజలకు ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. అలాగే టీబి వ్యాధిని ముందుగానే గుర్తించేందుకు ఛాతి ఎక్స్‌రే పరీక్షలు కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు, వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందించాలనే ఉద్దేశంతో వైద్య బృందం సేవలు అందించింది. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ ఆరోగ్య శిబిరాన్ని వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ ధరవత్ శివాజీ గారు, ఉప సర్పంచ్ చామకూరి సునీల్ , సెక్రటరీ సతీష్ ఏఎన్ఎంలు నాగుల్ మీరా అరుణ గారు, ఆశా వర్కర్లు మరియు వైద్య సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. "ఆరోగ్యమే మహాభాగ్యం" అనే నినాదంతో గ్రామ ప్రజల ఆరోగ్య భద్రత కోసం ఇలాంటి కార్యక్రమాలు మరింత ఉపయోగకరంగా నిలుస్తాయని నాయకులు తెలిపారు.



# పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి), మే 16:**

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కొత్త,పాత అనే తారతమ్యం లేకుండా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా నియామకమైన గెల్లు చంద్రశేఖర్ యాదవ్ మండలం లోని రాజారాం పల్లి లో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి అడ్లూరి మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన మండల పార్టీ అధ్యక్షులు మండలంలోని అన్ని గ్రామాల్లో కార్యకర్తలు, నాయకులను సమన్వయం చేసుకోని ముందుకు సాగాలని, పార్టీ అధిష్టానం సూచనలు పాటిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆదేశించారు. గతంలో పనిచేసిన నాయకులతో పాటు కార్యకర్తలను విస్మరించకుండా పార్టీ నియమాలకు లోబడి పనిచేస్తు రాబోయే జిల్లా, మండల పరిషత్ ఎన్నికల్లో పార్టీని విజయతీరాలకు చేర్చాలని సూచించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు గెల్లు చంద్రశేఖర్ యాదవ్ మంత్రి లక్ష్మణ్ కుమార్ కు శాలువా కప్పి, గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి, తాటిపర్తి శైలేందర్ రెడ్డి, కొత్తపేట, జీరెడ్డి మహేందర్ రెడ్డి, ఎండపల్లి ప్యాక్స్ చైర్మన్ గూడ రాం రెడ్డి, ఏఎంసీ ఇన్చార్జి చైర్మన్ గొల్ల తిరుపతి, కొంగల జగదీశ్వర్ రెడ్డి,గెల్లు శ్రీనివాస్ యాదవ్, కందికట్ల రాజేశం, పడిదం మొగిలి, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మంచిర్యాల : డెంగ్యూ నివారణ దినోత్సవం

**(అరికిల్ల జయకుమార్, మంచిర్యాల మండల్, ప్రజా తీర్పు) మే16**

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 07 వ డివిజన్ శ్రీరాంపూర్ లోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ మంచిర్యాల, జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా డెంగ్యూ నివారణ కొరకు చేపట్టవలసిన జాగ్రత్తలపై అవగాహన కొరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీ దర్ని మధుకర్ ,డిప్యూటీ మేయర్ శ్రీమతి శ్రీ సళ్ళ రమ్య మహేష్ విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ రానున్న వర్షాకాలం దృశ్య పలురకాల అంటూ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున ప్రజలందరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించారు. ముఖ్యంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని నిల్వ నీరు లేకుండా చూసుకొని దోమల పెరుగుదలను అరికట్టాలి అని తెలియచేశారు. వర్షాకాలంలో దోమల నియంత్రణ వల్లనే తీవ్రమైన అంటూ వ్యాధులు ముఖ్యంగా డెంగ్యూ రాకుండ జాగ్రత్త పడొచ్చు అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శ్రీ వేల్పుల రవీందర్ ,08 వ డివిజన్ కార్పొరేటర్ మేకల రాము, జిల్లా వైద్యాధికారి అనితా ,జిల్లా వైద్య శాఖ డాక్టర్లు,సిబ్బంది, ఆశ వర్కర్లు,స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



# నిరుపేదల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

- ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్

**(పానకంటిఉపేందర్ రావు ప్రజాతీర్పు ఇల్లందు) మే 16**

ఇల్లందు :తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆశీర్వాదాలతో కొలువుదీరిన ప్రజా ప్రభుత్వంలో నిరుపేదల పక్షపాతిగా ప్రజా ప్రభుత్వం నిలుస్తుందని, రాష్ట్రంలో ప్రతి పేదవాడికి ఉండడానికి ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరుగుతుందని ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ అన్నారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు శనివారం మున్సిపల్ పరిధిలోని 22వ వార్డులో ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నాలుగు దఫాలుగా ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకు మంజూరు చేయడం జరుగుతుందని, నాలుగు విడతల్లో ఇందిరమ్మ ఇండ్లకు బిల్లులను నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లను పూర్తి నాణ్యతతో లబ్ధిదారులు దగ్గరుండి పనులను పూర్తి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోళ్ళ సూర్యం , 22వ వార్డు కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్, 20 వార్డు కౌన్సిలర్ ఎండి జాఫర్, మాజీ వార్డు కౌన్సిలర్ అంకె పాక నవీన్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు సతీష్ కుమార్ పాసి, మాదాసు సుమన్, ఆలేటి చిన్ని, పోట్ల శ్రీను, కోలపురి ఝాన్సీ, తోకల అశోక్, దోరేపల్లి మమత, రాజు, బమాండ్ల రమేష్, శ్రీకాంత్, నాయిని వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు చేసిన ధాన్యం తరలింపునకు సరిపడా లారీలను కేటాయించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వి.రాములు

**(వి.వెంకటేష్ ప్రజా తీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మే 16**



ప్రభుత్వం రైతు సంక్షేమం కొరకు జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల వద్ద నుంచి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని, కొనుగోలు చేసిన ధాన్యం తరలింపుకు సరిపడా లారీలను కేటాయించాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వి.రాములు తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఛాంబర్ లో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి వరి ధాన్యం తరలింపునకు లారీలను కేటాయించే గుత్తేదారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ మాట్లాడుతూ రైతుల వద్ద నుంచి నిబంధనలకు అనుగుణంగా తాలు, తప్ప, ఎలాంటి మట్టి గడ్డలు లేని, నిర్దేశిత తేమ శాతంతో నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులు, గోదాములకు తరలించడం జరుగుతుందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు చేసి తరలించే క్రమంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, ధాన్యం తరలింపుకు సరిపడా లారీలను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని, లేని పక్షంలో సంబంధిత గుత్తేదారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జైపూర్ మండలం కిష్టాపూర్ గ్రామంలో ఐకెపి, డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల తహసీల్దార్ వనజా రెడ్డి తో కలిసి సందర్శించి కొనుగోలు ప్రక్రియపై అధికారులకు పలు సూచనలు చేశారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతుల వద్ద నుంచి నిబంధనలు మేరకు ఎఫ్ ఏ క్యూ ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు త్రాగునీరు, నీడ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని, రైతులతో మాట్లాడి కొనుగోలు కేంద్రాలకు తప్ప, తాలు, మట్టి గడ్డలు లేని ధాన్యాన్ని తీసుకువచ్చేలా అవగాహన కల్పించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో అందుబాటులో ఉంచిన ప్యాడి క్లీనర్లు, తేమ శాతం తెలిపే పరికరాలు, టార్పాలిన్లు, ఇతర పరికరాలను ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలు శుభ్రంగా ఉంటేనే డెంగీ వ్యాధి నివారణ సాధ్యం

- దోమలను నివారిద్దాం డెంగీని అంతం చేద్దాం
- డాక్టర్ తుకారం రాథోడ్, భద్రాది కొత్త గూడెం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజా తీర్పు టేకులపల్లి) మే 16**




టేకులపల్లి :ప్రపంచ డెంగీ దినోత్సవం సందర్భంగా జిల్లా మలేరియా నివారణ అధికారి డాక్టర్ రామదాస్ ఆధ్వర్యంలో స్థానిక సులా నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బందితో అవగాహన ర్యాలీ, మానవహారం మరియు సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ హాజరయ్యి ప్రజలకు సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ తుకారం రాథోడ్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కువ మానవ మరణాలు అత్యంత చిన్న కీటకమైన దోమకాటు ద్వారాసంభవిస్తున్నాయని ఇది అత్యంత బాధాకరమైన విషయమని,ఇంటి పరిసరాలలో ఎటువంటి నీటి నిల్వలు లేకుండా చేసుకుని ప్రతి మంగళవారం శుక్రవారం డ్రైడే విధిగా పాటిస్తూ దోమ పుట్టకుండా దోమ కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరి మీద ఉందని గ్రామాల్లోని డ్రైనేజీల్లో మోరీల్లో ప్రజలు నిర్లక్ష్యంగా చెత్తాచెదారం వేయడం ద్వారా మురుగునీరు సక్రమంగా ప్రవహించకుండా నీటి నిల్వలు పేరు కొనిపోయి దోమలు విపరీతంగా పెరుగుతున్నాయని మురుగునీరు ప్రవహించే కాలువల్లో మోరీలో చెత్త వేయడం ప్రజా ఆరోగ్య రక్షణ చట్టంలో నేరపూరితమైన చర్య అని దయచేసి ప్రజలు ఈ విషయాన్నిగమనించాలని కోరారు అలాగే నీటి ట్యాంకులు డబ్బాలు మూతలతో మూసి ఉంచాలని, రాత్రి పూట దోమతెరలు వినియోగించాలని, గృహాలకు దోమ జాలీలు అమర్చుకోవాలని, నిండుగా బట్టలు ధరించాలనిదోమల నివారణ కోసం అన్ని రకాల చిట్కాలు చేయడం ద్వారా దోమకాటు ద్వారా వచ్చే డెంగి,మలేరియా, బోధకాలు మెదడు వాపు వంటి వ్యాధుల బారిన పడకుండా ఉండొచ్చని డెంగ్యూ లక్షణాలైనా విపరీతమైనజ్వరం, తలనొప్పి,చలి, వణుకు, ఒళ్లు నొప్పులు, వాంతులు, అలసట ఉంటే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకొని తగిన చికిత్స తీసుకోవాలని కోరారు మన సంకల్పం -డెంగీ రహిత భారత్ అని, మన చర్యలు, మన రక్షణ ఆరోగ్యకరమైన కుటుంబం - సురక్షితమైన సమాజం అని, డెంగీ రాకుండా ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకొని డెంగీ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని కోరారు కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ కంచర్ల వెంకటేశ్, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ కుమారస్వామి,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, సి సి రాంప్రసాద్,డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ గన్య పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ చంద్రకళ, సభ్ యూనిట్ ఆఫీసర్ జాబిశెట్టి శ్రీనివాస్ సూపర్వైజర్లు గుజ్జా విజయ కౌసల్య సింగ్, నాగుబండివెంకటేశ్వర్లు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు హారిక ధరణి రుక్సానా, ల్యాబ్ టెక్నీషియన్ రమేష్, ఫార్మసీ ఆఫీసర్ కిరణ్ కుమారి, దనసరి రాంబాబు ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఇల్లందు సబ్ జైలు ను సందర్శించిన జడ్జి:

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు ఇల్లందు) మే 16.**

ఇల్లందు :శనివారం స్థానిక ఇల్లందు సబ్ జైల్ ను సాయంత్రం ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి స్వరూప కాటం సందర్శించి ఖైదీల వివరాలు అడిగి తెలుసుకున్నారు, ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని సూచనలు చేశారు, మెనూ ప్రకారం సదుపాయాలు అందుతున్నాయో లేవో ఖైదీలనుఅడిగి తెలుసుకున్నారు, అనంతరం సబ్ జైల్ పరిసరాలను పరిశీలించినారు, పలు రికార్డులు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్జితో పాటు సబ్ జైల్ లీగల్ ఎయిడ్ న్యాయవాది కీర్తి కార్తిక్, సబ్ జైల్ సూపర్డెంట్ చంద్రశేఖర్, జైలు సిబ్బంది, సాంబ, శాంతి స్వరూప్, భాస్కర్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిర్రం అంటే ఒక బ్రాండ్

### ప్రజా సేవే అయన చిరునామా

**భద్రాద్రి కొత్తగూడెం రూరల్ అశ్వారావుపేట,మే 16(ప్రజా తీర్పు )**



అతడు అంటే పేద ప్రజలకు దేవుడు,ఎవరికి ఏ కష్టం వచ్చినా ముందుంటాడు. ఆయనే బిర్రం వెంకటేశ్వరరావు. నిత్యం ప్రజల మధ్య ఉంటు వారి కష్టాలు, ఇబ్బందులు తెలుసుకుంటూ పేద ప్రజల. ఇంటికి పెద్ద కొడుకుగా అండగా ఉంటున్నాడు బిర్రం.. ఇక పోతే కులాలకు, మతాలకు అతీతంగా సేవలు అందిస్తున్నాడు. పేద ప్రజల హృదయాలలో దేవుడిగా కొలువై ఉన్నాడు. ఒక సందర్భంలో ఆయన మాట్లాడుతూ..పరిచయం లేని వ్యక్తికి ఏమీ ఆశించకుండా ఆపదలో సహాయం చేయడమే మానవత్వం అన్నాడు. పేదరికంలో ఉన్న వృద్ధులకు,వికలాంగులకు ఆపద వచ్చిందని తెలిస్తే,వెంటనే స్పందించి వారికి ఆర్థికంగా ఆదుకోవడంలో ముందుంటాడు. అంతేకాదు ప్రైవేట్ హాస్పటల్లో చికిత్స పొంది మెడికల్ బిల్లు కట్టలేని పరిస్థితుల్లో ఉన్నవాళ్ళకి ఆయనే స్వయంగా హాస్పటల్ కి వెళ్లి,చికిత్స పొందుతున్న వాళ్ళని పరామర్శించి, హాస్పటల్ బిల్లు చెల్లిస్తాడు. అందుకే అయన పేద ప్రజలకు దేవుడై ఉన్నాడు. స్పందించే హృదయం ఉంది కాబట్టి మానవత్వమే ఆయన చిరునామాగా మారింది. వర్షాకాలం వచ్చిందంటే గిరిజన గ్రామాలలో ప్రజలకు దోమతెరలు, చలికాలంలో రగ్గులు పంపిణీ చేస్తారు.. అందుకే బిర్రం అంటే ఒక బ్రాండ్.. హిందు పండగలకు, క్రిస్టమస్, రంజాన్ సందర్భాలలో ఎంతో భక్తి శ్రద్ధలతో అన్నదాన కార్యక్రమాలు, నూతన వస్త్రాలు పంపిణీ చేస్తారు బిర్రం. కనిపించే ఈనాటి రామచంద్రుడు బిర్రం వెంకటేశ్వరవుని మండల ప్రజలు అంటారు. ఇలాంటి సేవా గుణం కలిగి ఉన్న వ్యక్తి మన అశ్వారావుపేట మండలంలో ఉంటే మన అదృష్టమని మండల ప్రజలు అంటున్నాడు.

## కేంద్రీయ విద్యాలయానికి, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ లకు స్థలం కేటాయింపు

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మే 16.**



జగిత్యాల జిల్లా మరియు నియోజకవర్గ ప్రజలకు శుభవార్త.. కాగితాల జిల్లా చల్గల్ కు మంజూరైన కేంద్రీయ విద్యాలయనికి 2 ఎకరాల స్థలం,మరియు ముఖ్యమంత్రి జిల్లా కు మంజూరు చేసిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ కోసం 10 ఎకరాల స్థలం కేటాయించడం జరిగింది. స్థలం కేటాయింపునకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ,జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా మరియు జగిత్యాల నియోజకవర్గ ప్రజల పక్షాన హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్... చల్గల్ లో ఉన్న వాలంతరి అనేది అటానమస్ సంస్థ అని రైతుల కోసం ఏర్పాటు చేసింది అని, నేషనల్ హై వేకు దగ్గరగా ఉన్న చాలా విలువైన స్థలాన్ని కేటాయించడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తెలంగాణ రాష్ట్రంలో 65 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు కాగా ,జగిత్యాలకు సైతం మంజూరు చేయాలని కోరగా రెండవ దశలో 8 మంజూరు చేస్తే జగిత్యాల కు సైతం మంజూరు చేయటం జరిగింది అని అన్నారు. బీజేపీ నాయకులు కావాలని కేంద్రీయ విద్యాలయం స్థలం ను రాజకీయం గా వాడుకోవాలని చూస్తున్నారు.. విద్య సంస్థల స్థలాల విషయం లో వేరే చోట్ల ప్రజలకు అందుబాటులో స్థలాలను గుర్తించడం జరిగింది. నాకు చల్గల్ లో ఏర్పాటు చేయాలని మొదటి నుండి చిత్తశుద్ధి తో ఉన్న. నేషనల్ హై వే కు దగ్గర లో ఉంది. నేడు 12 ఎకరాల విలువైన స్థలాన్ని కేటాయించడం జరిగింది.జి వో కూడా రావడం జరిగింది. బీజేపీ నాయకులు వారి భాష యాస ను ప్రజలు గమనిస్తున్నారు.నేను అలా మాట్లాడదలచుకోలేదు.. జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కోసమే నా తాపత్రయం.. ప్రత్యేక చొరవ తీసుకుని కేంద్రీయ విద్యాలయం సంస్థ కు జిల్లా కలెక్టర్ గారితో లెటర్ కూడా ఇప్పిస్తా వారికి స్థలం పొజిషన్ ఇస్తారు అని అన్నారు. 10 ఎకరాలు ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం యం డీ గణపతి రెడ్డి గారికి కూడా స్థలం పొజిషన్ ఇస్తాం.. పాఠశాలల ఆట స్థలం కోసం అవసరమైన స్థలాన్ని కేటాయించడానికి తన వంతుగా కృషి చేస్తామని అన్నారు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు. విద్య సంస్థల విషయం లో అన్ని రాజకీయ పార్టీలు రాజకీయ కోణంలో చూడవద్దని,విద్యార్థుల కు నాణ్యమైన విద్య అందించే విధంగా ఆలోచన చేయాలని సూచించారు.

## గ్రామాల అభివృద్ధికి రూ.31.50 లక్షల ఎంపీ నిధులు మంజూరు

### ఎంపీ బండి సంజయ్‌కు కృతజ్ఞతలు తెలిపిన బీజేపీ నేతల

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) మే 16**



కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని మల్యాల మండలంలో 7 గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించేలా ఉపాధి హామీ పథకం కింద రూ.31,50,000 నిధులు మంజూరు చేసినందుకు కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు బీజేపీ మల్యాల మండల శాఖ అధ్యక్షుడు గాజుల మల్లేశం కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎంపీ నిధుల ద్వారా మల్యాల మండల కేంద్రంలో నిర్మించబోయే రామాలయానికి బోరు మంజూరు చేసినందుకు మల్యాల సర్పంచ్ బొట్ల జయ ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.



## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

### ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన కార్యక్రమం

**మంథని, మే 16 (ప్రజాతీర్పు)**

మంథని మండలం వెంకటాపూర్ గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల, పొలాస, జగిత్యాల శాస్త్రవేత్తలు డాక్టర్ పి. అరుణ్ కుమార్, డాక్టర్ టి. శ్రావణ్ పాల్గొని రైతులకు వరి సాగులో ఆధునిక పద్ధతులపై అవగాహన కల్పించారు. వరి పంటలో రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, అవసరాల మేరకే యూరియా మరియు ఇతర ఎరువులను వినియోగించాలని సూచించారు. అధిక యూరియా వాడకం వల్ల నేల సారత్వం తగ్గిపోవడంతో పాటు దిగుబడులపై ప్రతికూల ప్రభావం పడుతుందని వివరించారు. సమతుల్య ఎరువుల వినియోగం, సూక్ష్మపోషకాలు ఉపయోగించడం ద్వారా మెరుగైన దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. సేంద్రియ ఎరువుల వినియోగాన్ని పెంచి, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని సూచించారు. ముఖ్యంగా జీలుగ, జనుము వంటి పచ్చిరొట్ట పంటల సాగు ద్వారా నేల సారాన్ని పెంచుకోవచ్చని వివరించారు. దీనివల్ల భూమి ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు దీర్ఘకాలిక లాభాలు పొందవచ్చని తెలిపారు. వివిధ వరి వంగడాల ఎంపిక, నీటి ఆదా పద్ధతులు, డ్రిప్, ప్రత్యామ్నాయ నీటి నిర్వహణ విధానాలపై కూడా శాస్త్రవేత్తలు వివరించారు. వరి, మొక్కజొన్న పంటల కోత తర్వాత పంట అవశేషాలను కాల్చకుండా నేలలో కలిపితే సేంద్రియ పదార్థం పెరిగి భూసారాన్ని మెరుగుపరచవచ్చని చెప్పారు. పంట అవశేషాల దహనం వల్ల కార్బన్ డయాక్సైడ్ విడుదలై వాతావరణ కాలుష్యం, ఉష్ణోగ్రత పెరుగుదల జరుగుతుందని హెచ్చరించారు. అదనంగా, సమగ్ర పురుగుల నిర్వహణ విధానాలను పాటించడం ద్వారా పురుగు మందుల వాడకాన్ని తగ్గించవచ్చని సూచించారు. రైతులు సమూహంగా శాస్త్రీయ సాగు పద్ధతులు అవలంబిస్తే ఖర్చులు తగ్గి లాభాలు పెరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మధుకర్, గ్రామ సర్పంచ్ పోచయ్యతో పాటు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం రైతులు తమ సమస్యలను శాస్త్రవేత్తలతో చర్చించి సందేహాలను నివృత్తి చేసుకున్నారు.



## తహశీల్దార్, ఎస్ఐ లకు మెడికల్ అసోసియేషన్ వినతి

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) మే16**

జగిత్యాల జిల్లా ధర్మపురి తహసీల్దార్, శ్రీనివాస్, ఎస్ఐ జి మహేష్. లకు మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం వినతిపత్రం సమర్పించారు. ఈనెల 20న చేపట్టనున్న మెడికల్ షాపుల ఒకరోజు దేశవ్యాప్త బంద్ గురించి ముందస్తు సమాచారాన్ని తెలిపారు. అలాగే మెడికల్ అసోసియేషన్ డిమాండ్లకు మద్దతుగా జోక్యం చేసుకుని సిఫారసు చేయాలని విజ్ఞప్తి చేశారు. అసోసియేషన్ అధ్యక్షులు మెరుగు శ్రీనివాస్, కుమ్మరి లక్ష్మణ్,వావిలల గంగాధర్, వరప్రసాద్, సంగి మోహన్,రత్నాకర్,పంబాలరవి,ఆకుల రవి,మహేష్ పాల్గొన్నారు

## వరల్డ్ అథ్లెటిక్స్ కోచింగ్ కోర్స్‌లో అర్హత సాధించిన అజయ్‌కు కలెక్టర్ అభినందనలు

**(దుర్గం నగేష్ ప్రజా జ్యోతి పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), మే 16:**



పెద్దపల్లి జిల్లా పెద్దకల్వాల గ్రామానికి చెందిన ఎరవేన అజయ్ వరల్డ్ అథ్లెటిక్స్ కోచింగ్ కోర్స్ లెవెల్-1 పరీక్షలో ఉత్తీర్ణత సాధించి లెవెల్-2 కోర్స్‌కు అర్హత పొందిన సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శనివారం అభినందనలు తెలిపారు. అథ్లెటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి 6 వరకు బెంగళూరులో నిర్వహించిన వరల్డ్ అథ్లెటిక్స్ కోచింగ్ కోర్స్ లెవెల్-1లో అజయ్ ప్రతిభ కనబర్చి విజయవంతంగా ఉత్తీర్ణత సాధించారు. దీంతో లెవెల్-2 శిక్షణకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎరవేన అజయ్ మాట్లాడుతూ తాను బీపీఈడీ పూర్తి చేసి గత ఎనిమిదేళ్లుగా ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్నానని తెలిపారు. తన శిక్షణలో పలువురు క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చినట్లు పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయి అథ్లెట్లను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో వరల్డ్ అథ్లెటిక్స్ కోచింగ్ కోర్స్ పూర్తి చేసినట్లు వెల్లడించారు. ఈ విజయానికి సహకరించిన పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొమ్ము గట్టయ్యతో పాటు తనకు ప్రోత్సాహం అందించిన ప్రతి ఒక్కరికీ అజయ్ కృతజ్ఞతలు తెలిపారు.

# జమ్మికుంటలో తెలంగాణ ఉద్యమకారుల సంబరాలు..

### అమరవీరుల స్థూపానికి, పాలాభిషేకం!

**జమ్మికుంట, మే 16 ప్రజాతీర్పు**




రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయడం పట్ల జమ్మికుంట పట్టణంలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. శనివారం జమ్మికుంట పట్టణ శాఖ ఆధ్వర్యంలో, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టఫ్) జనరల్ సెక్రెటరీ ఎక్కేటి సంజీవరెడ్డి నేతృత్వంలో స్థానిక అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఉద్యమకారుల కమిటీ ఏర్పాటుకు కృషి చేసిన నేతల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కమిటీ చైర్మన్ కె. కేశవరావు, ప్రొఫెసర్ కోదండరామ్, ప్రభుత్వ విప్ (ఎమ్మెల్సీ) దయాకర్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, మోతే శోభన్ రెడ్డిల చిత్రపటాలకు ఉద్యమకారులు క్షీరాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా 'టఫ్' సెక్రెటరీ జనరల్ ఎక్కేటి సంజీవరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 679 జారీ చేయడం అభినందనీయమన్నారు. ఇందుకోసం చొరవ చూపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత తొమ్మిదేళ్లుగా 'టఫ్' ఆధ్వర్యంలో నిరంతరాయంగా చేసిన పోరాటాల ఫలితంగానే నేడు ఈ ఉద్యమకారుల కమిటీ సాకారమైందని ఆయన స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో ఉద్యమకారులందరికీ సముచిత న్యాయం జరుగుతుందనే నమ్మకం కలిగిందని పేర్కొన్నారు.

### పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఉద్యమకారులు

ఈ సంబరాల్లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు టౌన్ అధ్యక్షుడు మద్దూరి శంకరయ్య, నియోజకవర్గ కన్వీనర్ ఆరె రమేష్ రెడ్డి, జమ్మికుంట మండల పట్టణ ఉప అధ్యక్షుడు,రామ్ రాజబాబు,జమ్మికుంట ప్రధాన కార్యదర్శి పాతకాల ఓదెలు,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నర్ర భూమి రెడ్డి వీరితో పాటు ముఖ్య నాయకులు, ఉద్యమకారులు మోతే స్వామి, రచ్చ గణేష్, బిట్ల రమేష్, కొంగరి రవీందర్, పెరమాళ్ల సుదర్శన్ గౌడ్, ఏబూసి ఓదెలు, ఒజ్జా తిరుపతి, బండారి సమ్మయ్య, బిట్ల శ్రీనివాసు, ఇమ్మడి రాజు, రేణిగుంట రజిని కుమార్, పుట్టరాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## అత్యవసర వైద్యం కోసం రూ.2 లక్షల ఎల్.ఓ.సి లెటర్ అందజేసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఖానాపూర్, మే 16 :(ప్రజా తీర్పు ప్రతినిధి)**

ఖానాపూర్ మండలం బాదన్‌కుర్తి గ్రామానికి చెందిన అలిశెట్టి రమేష్‌కు నిమ్స్ ఆసుపత్రిలో అత్యవసర శస్త్ర చికిత్స కోసం రూ.2 లక్షల ఎల్.ఓ.సి (రూజ) లెటర్‌ను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం పేదల ఆరోగ్య రక్షణకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఎవరూ వైద్యానికి దూరం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వ సహాయ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ద్వారా సహాయం అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు రాజూరా సత్యం, మార్కెట్ వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగిలి శంకర్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రాజు నాయక్, మాజీ ఎంపీటీసీ గుడాల రాజన్న, తర్లపాడ్ సర్పంచ్ సచిన్, బాశెట్టి శివ తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలి






రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**(వి.వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) మే 16**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం అమలు చేయుటకు కార్యాచరణ విడుదల చేసిందని, ఇందులో భాగంగా జూన్ 15 వ తేదీ నుంచి 24వ తేదీ వరకు సంబంధిత సిబ్బందికి, అధికారులకు శిక్షణ, ఎన్యూమరేషన్ ఫారం ప్రింటింగ్ తదితర ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, జూన్ 25 వ తేదీ నుంచి జూలై 24వ తేదీ వరకు బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటికి ఎన్యూమరేషన్ ఫారాలు అందజేయడం, ఫారం పూర్తి చేసిన తర్వాత తిరిగి తీసుకోవడం జరుగుతుందని, జూలై 24వ తేదీ లోగా పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ పూర్తి చేయడం జరుగుతుందని, జూలై 31వ తేదీన ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించడం జరుగుతుందని, జూలై 31వ తేదీ నుంచి ఆగస్టు 30వ తేదీ వరకు అభ్యంతరాల స్వీకరణ, జూలై 31వ తేదీ నుంచి సెప్టెంబర్ 28వ తేదీ వరకు అభ్యంతరాల పరిష్కరణ, అక్టోబర్ 1వ తేదీన తుది ఓటరు జాబితా ప్రచురణ జరుగుతుందని తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం మొదలయ్యే నాటికి ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేసి ఉండాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించాలని, ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఆబ్సెంట్, షిఫ్ట్, డెత్ సంబంధిత ఫారం 6, 7, 8 దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణలో భాగంగా ప్రతి పోలింగ్ కేంద్రంలో 1 వేయి 200 మించి ఓటర్లు ఉండకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల సంబంధించిన బూత్ స్థాయి అధికారుల వివరాలు ప్రజలందరికీ తెలిసేలా ప్రచారం చేయాలని, బూత్ స్థాయి అధికారులకు వృద్ధ, అనారోగ్య, దివ్యాంగ ఓటర్ల నమోదు విషయంపై ప్రత్యేక శిక్షణ అందించాలని తెలిపారు. ఒకే కుటుంబం సంబంధించిన ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మీడియా, సోషల్ మీడియా ద్వారా వచ్చే ప్రతికూల వార్తలపై వెంటనే స్పందించాలని, తప్పుడు ప్రచారాన్ని నిరోధించాలని తెలిపారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురస్కరించుకొని జిల్లాలో మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై సిబ్బందికి అధికారులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారులు, ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు



## జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

- దోమల నివారణతోనే డెంగ్యూపై నియంత్రణ సాధ్యం : డీఎంహెచ్‌వో

**(దుర్గం నగేష్,ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), మే 16:**

జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లాలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఆసుపత్రి నుంచి అయ్యప్ప టెంపుల్ కూడలి వరకు నిర్వహించిన ఈ ర్యాలీని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీలో పాల్గొన్న ఆరోగ్య సిబ్బంది డెంగ్యూ నివారణపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి మాట్లాడుతూ మరో 15 రోజుల్లో వర్షాకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో దోమల వ్యాప్తి పెరిగే అవకాశముందని తెలిపారు. డెంగ్యూ, ఇతర కీటక జనిత వ్యాధులు రాకుండా దోమల నిర్మూలనకు ప్రజలు, మున్సిపల్, గ్రామపంచాయతీ సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ప్రతి మంగళవారం, శుక్రవారం 'డ్రైడే' పాటిస్తూ ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. నీటి ట్యాంకులు, పాత్రలను మూతపెట్టాలని, పగిలిన డ్రమ్ములు, కొబ్బరి చిప్పలు, కూలర్లు, సీసాల్లో నీరు నిల్వ ఉండకుండా తొలగించాలని సూచించారు. వ్యక్తిగతంగా కూడా దోమల కాటుకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. జ్వరం వచ్చిన వారు సమీప ప్రభుత్వ ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేదా సబ్‌సెంటర్‌లో రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. డెంగ్యూ బాధితులను దోమలు కుట్టకుండా దోమతెరలు ఉపయోగించాలని, ఇది వ్యాధి వ్యాప్తిని అరికట్టడంలో కీలకమని పేర్కొన్నారు. కిటికీలకు దోమతెరలు అమర్చుకోవడం ద్వారా దోమల కాటుతో వచ్చే వ్యాధులను నివారించవచ్చని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి. శ్రీరాములు, డాక్టర్ కె.వి. సుధాకర్ రెడ్డి, ఎస్. వెంకటేశ్వర్లు, కె. రమేష్, టి. రాజేశం, పి. రవీందర్, బి. అంజయ్యతో పాటు ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



## సినియార్టీకి అధ్యక్ష పదవిని పట్టం కట్టిన ప్రజా నాయకుడు మంత్రి అడ్లూరి

- పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తాను మండల అధ్యక్షుడు రాపెల్లె గంగన్న
- హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేకంగా సన్మానించిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లు ఉప సర్పంచ్ లు మండల కాంగ్రెస్ నాయకులు

**(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) మే16**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా సీనియర్ నాయకులు రాపెల్లె గంగన్న నియమితులుకాగా, కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నూతన అధ్యక్షుడిని శనివారం రోజున తన నివాసంలో ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసి సాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడు రాపెల్లె గంగన్న మాట్లాడుతూ మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి నిరంతరం కృషి చేస్తానని, నాయొక్క నియామకానికి సహకరించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, డిసిసి అధ్యక్షుడు గాజంగి నందయ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సీనియర్ నాయకుడు రాపెల్లే గంగన్న నియామకం పట్ల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు మండల నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు... ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు దాసరి తిరుపతి గౌడ్, చందోలి గ్రామ సర్పంచ్ జక్కుల పావని దస్తగిరి, దట్నూర్ గ్రామ సర్పంచ్ బెక్కం గంగారాం, భీంరాజపల్లె సర్పంచ్ లత గంగచారి, లక్ష్మీపూర్ గ్రామ సర్పంచ్ కాసం రాజశేఖర్, రంగాధమునిపల్లె గ్రామ సర్పంచ్ జెల్ల అఖిల అనిల్ కుమార్, గోవింద్ పల్లె గ్రామ సర్పంచ్ మ్యాక స్వామి, నందిపల్లే గ్రామ సర్పంచ్ రాజేశ్వర్, బొంకూర్ గ్రామ సర్పంచ్ ముల్కల శిరీష శ్రీనివాస్, వెంగలపూర్ గ్రామ సర్పంచ్ రాంరెడ్డి, వెనుగుమట్ల గ్రామ సర్పంచ్ నక్క స్రవంతి జమలకర్, గొల్లపెల్లి గ్రామ ఉప సర్పంచ్ గురిజల బుచ్చిరెడ్డి, వార్డు సభ్యులు చెవులమద్ది మల్లేష్, ముస్కు శ్రీపాల్ రెడ్డి, గంగాధర నరేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ కట్ట లక్ష్మణ్, చాద సత్తన్న, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చిర్ర దిలిప్, కిష్టంపేట రమేశ్ రెడ్డి, రామచందర్ రెడ్డి, గాజంగి సత్తన్న, నక్క విజయ్, దాసరి వెంకటేష్, తడగొండ విజయ్, ఎర్ర శ్రీనివాస్, చెవులమద్ది గంగాధర్, మద్దూరి నవీన్, రవి, సంజీవ్, రాజన్న తదితరులు పాల్గొన్నారు...

## మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శాతరాజు ప్రశాంత్

**హుస్నాబాద్ మే 16 (ప్రజా తీర్పు)**



అక్కన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మండలంలో గ్రామల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతూ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శాతరాజు ప్రశాంత్ ప్రకటన విడుదల చేశారు. ఎండాకాలంలో రాత్రివేళ చల్లగాలి కోసం ఆరుబయట లేదా డాబాల మీద పడుకునే ప్రజలు భద్రతా కారణాల దృశ్య తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆరు బయట గాని డాబాల మీద గాని పడుకునే ముందు ఇంటి తలుపులు, కిటికీలు సరిగ్గా వేసారో లేదో చూసుకోవాలన్నారు.విలువైన వస్తువులు ధరించి పడుకోకూడదని,అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు గాని, ఎమర్జెన్సీ నెం. 100 కు గాని సమాచారం అందించాలన్నారు.భద్రత మరియు ఆరోగ్య విషయంలో ఏమాత్రం అజాగ్రత్త వహించినా ప్రమాదంలో పడే అవకాశం ఉందని, గుర్తు తెలియని దొంగలు వచ్చి బంగారు ఆభరణములు వస్తువులు దొంగతనం చేసే అవకాశం ఉంది కాబట్టి ఆరు బయట పడుకునేవారు చాలా జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు. పోలీసుల సూచనలు పెడచెవిన పెట్టకుండా తగు జాగ్రత్తలు పాటించి పోలీసులకు సహకరించాలని కోరారు.



## మాసాయిపేట వద్ద అక్రమంగా తరలిస్తున్న ఆవులను పట్టుకున్న గో రక్షక్ కార్యకర్తలు

**( వంజరపు ఎల్లం ప్రజా తీర్పు ప్రతినిధి మాసాయిపేట్ ) మే 16**



మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రంలో జాతీయ రహదారి పై ఆవుల తో వెళుతున్నా పట్టుకున్న గోపుత్ర సేన కార్యకర్తలు లారీని పట్టుకొని డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని.అక్రమంగా గోవులను తరలిస్తున్న లారీని గోరక్షక్ కార్యకర్తలు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. శనివారం ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ వైపు తరలిస్తున్న గోవులను మాసాయిపేట మండలం రామంతాపూర్ హెచ్‌పీ పెట్రోల్ బంక్ సమీపంలోని సోనీ రెస్టారెంట్ వద్ద ముందస్తు సమాచారం తో గోరక్షక్ కార్యకర్తలు అడ్డగించారు. సమాచారం అందుకున్న చేగుంట ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకుని లారీ డ్రైవర్ తో పాటు మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. లారీలో ఉన్న సుమారు 30 గోవులను సురక్షితంగా గోశాలకు తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.



## బదిలిపై వెళ్తున్న ఎస్‌బిఐ అసిస్టెంట్ మేనేజర్ మారేపల్లి ప్రశాంత్‌కు ఘన సన్మానం

**రామగిరి, మే 16 (ప్రజాతీర్పు)**

రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలో విధులు నిర్వహిస్తున్న అసిస్టెంట్ మేనేజర్ మారేపల్లి ప్రశాంత్ బదిలిపై వెళ్తున్న సందర్భంగా బ్యాంక్ సిబ్బంది, ఖాతాదారులు కలిసి ఘనంగా సన్మానించారు. బ్యాంకులో పనిచేసిన కాలంలో ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించిన ప్రశాంత్ సేవలను ఈ సందర్భంగా పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అలాగే ఎంపిటిసి ల ఫోరం పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్, ఉమ్మడి కమాన్ పూర్ మండలం మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, సత్యనారాయణ గౌడ్, గుండం రవి, తీగల శ్రీధర్ లు మరియు బ్యాంక్ సిబ్బంది అసిస్టెంట్ మేనేజర్ శ్రీకాంత్, రాజు, కె. రాజారామ్, శ్రీహరి, ఎం. ప్రత్యూష, క్యాషియర్ కార్తీక్ తదితరులు హాజరయ్యారు. మారేపల్లి ప్రశాంత్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఈ సందర్భంగా పాల్గొన్న వారు ఆకాంక్షించారు.

## అలరించిన " చిట్టి చేమంతుల సినీ గీతాలు"

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) మే 16**

కరీంనగర్ కళాభారతిలో శ్రీ శారద సంగీత విద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన "చిట్టి చేమంతుల సినీ గీతాలు" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నారులు సినిమా పాటలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రావుల అపర్ణ నరేష్ కుమార్ లు ప్రముఖులు హాజరై చిన్నారుల ప్రతిభను అభినందించారు. విద్యార్థులకు గురువులు ఆశీస్సులు అందించి, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. ఈ సందర్భంగా నిర్వాహకులు బొజ్జ రేవతి మాట్లాడుతూ, చిన్నారుల్లో సంగీతంపై ఆసక్తి పెంపొందించడం లక్ష్యంగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమానికి తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు హాజరై విజయవంతం చేశారు.

# ఎస్ఐఆర్ కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించాలి







- ఏ అర్హ ఓటరు ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశాలు

**(దుర్గం నగేష్ ,ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), మే 16:**

ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ఎన్నికల నమోదు అధికారులు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్ కార్యక్రమం, మ్యాపింగ్ పురోగతిని సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎన్నికల అధికారులు తమ బృందాలను సమన్వయం చేసుకుని మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన ఎస్ఐఆర్ షెడ్యూల్ ప్రకారం జూన్ 15 నుంచి 24 వరకు సన్నాహక చర్యలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కాలంలో బీఎల్‌వోలు, ఎన్నికల సిబ్బందికి పూర్తి స్థాయి శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి బీఎల్‌వోకు ఎస్ఐఆర్ నిబంధనలు, విధివిధానాలు, ఫీల్డ్ వెరిఫికేషన్, ఫారాల నిర్వహణపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. శిక్షణ కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని తెలిపారు. జూన్ 24 నుంచి జూలై 25 వరకు బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా ధృవీకరించాలని ఆదేశించారు. ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించి ప్రతి అర్హ ఓటరిని జాబితాలో చేర్చాలని పేర్కొన్నారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి వివరాన్ని పరిశీలించాలని సూచించారు. జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేయనున్నట్లు తెలిపారు. అనంతరం ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలు, క్లెయిమ్‌లు, దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి మాత్రమే నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదుపై ఫీల్డ్ విచారణ నిర్వహించాలని, ఎటువంటి ఫిర్యాదును నిర్లక్ష్యం చేయరాదని స్పష్టం చేశారు. జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణ కొనసాగుతుందని, సెప్టెంబర్ 28 వరకు వాటి పరిష్కార ప్రక్రియ ఉంటుందని తెలిపారు. తుది ఓటరు జాబితాను అక్టోబర్ 1న ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల పాత్ర కేవలం ఇళ్ల గుర్తింపు, వ్యక్తుల గుర్తింపుకే పరిమితం కావాలని స్పష్టం చేశారు. ప్రైవేట్ వ్యక్తులు ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహిస్తున్నారనే భావన ప్రజల్లో కలగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అన్ని రాజకీయ పార్టీలతో సమన్వయం కొనసాగిస్తూ ఎన్నికల ప్రక్రియలో పూర్తిస్థాయి నిష్పాక్షికత పాటించాలని తెలిపారు. అన్ని పార్టీలకు సమాన దూరంలో ఉండటమే కాకుండా, అది స్పష్టంగా కనిపించేలా అధికారులు వ్యవహరించాలని ఆదేశించారు. వీఐపీ, వీవీఐపీ ఓటర్ల పేర్ల మ్యాపింగ్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రముఖుల పేర్లు మిస్ అయ్యాయనే వార్తలు రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ ఉద్యోగుల పేర్లు కూడా తప్పనిసరిగా మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవో గంగయ్య, మంథని తహసిల్దార్ ఆరిఫోద్దీన్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఈసీఐఎల్ చౌరస్తా లో చలివేంద్రం ప్రారంభించిన కాప్రా మండల తహసిల్దార్ బైరెడ్డి రాజేష్

**(వినోద్, ప్రజా తీర్పు కుషాయిగూడ , మేడ్చల్ జిల్లా ) మే 16**




వందలాదిమంది దాహార్తి తీర్చేందుకు ఈసిఎల్ నడిబొడ్డున చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని కాప్ర మండల తహసిల్దార్ బైరెడ్డి రాజేష్ పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని కుషాయిగూడ పోలీస్ స్టేషన్ వద్ద కాప్రా ప్రెస్ క్లబ్ మదర్ కమిటీ లైన్స్ క్లబ్ ఆఫ్ భాగ్యనగర్ గ్రీన్ సిటీ కుషాయిగూడ పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి డిస్టిక్ గవర్నర్ ఇన్నారెడ్డి కళ్లెం కృష్ణారెడ్డి కుషాయిగూడ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్ల తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా,సభాధ్యక్షులు లయన్స్ క్లబ్ భాగ్యనగర్ గ్రీన్ సిటీ అధ్యక్షులు, కాప్రా ప్రెస్ క్లబ్ మదర్ కమిటీ అధ్యక్షులు లయన్ వడ్లోజు జ్యోతిర్మయా చారి అధ్యక్షతన ముఖ్య అతిథిగా విచ్చేసిన కాప్రా తహసిల్దార్ బైరెడ్డి రాజేష్ డిస్ట్రిక్ట్ 320 సి గవర్నర్ లయన్ ఇన్నారెడ్డి , గవర్నర్ ఎలెక్ట్ లయన్ కళ్లెం కృష్ణారెడ్డి ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. తహసిల్దార్ బైరెడ్డి రాజేష్ మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ బాటసారూ లతోపాటు బాధితుల దాహాన్ని తీర్చడానికి ఈసీఐఎల్ పోలీస్ స్టేషన్ వద్ద జనసంద్రం ఉన్నచోట చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. అనేక కళాశాలల పాఠశాలల సముదాయమైన ఈసీఐఎల్ చౌరస్తాలో ప్రతినిత్యం వేలాది మంది విద్యార్థులు బాటసారులు వెళుతుంటారని వారికి ఈ చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని అభినందించారు. ఇటిలైజ్ క్లబ్లో కాప్రా ప్రెస్ క్లబ్ లో ప్రతినిత్యం ఏదో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న లయన్స్ క్లబ్ అధ్యక్షులు, ప్రెస్ క్లబ్ మదర్ కమిటీ అధ్యక్షులు లయన్ జ్యోతిర్మయ చారి సేవలను డిస్టిక్ గవర్నర్లు ఎన్నారెడ్డి కృష్ణారెడ్డి తహసిల్దార్లు సన్మానించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ మదర్ కమిటీ, లైన్స్ క్లబ్ ఆఫ్ భాగ్యనగర్ గ్రీన్ సిటీ అధ్యక్షుడు లయన్ జ్యోతిర్మయాచారి సేవా కార్యక్రమాలను , కుషాయిగూడ పోలీసుల ప్రజా సేవా కార్యక్రమాల ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ క్రైమ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, కుషాయిగూడ సబ్ ఇన్స్పెక్టర్ వెంకన్న, సుధాకర్ రెడ్డి, సాయిలు, శ్రీనివాస్ విజయ్ సతీష్ కాప్రా మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు , లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ మొదటి గవర్నర్ ఎలెక్ట్ డాక్టర్ మండా సురేష్ నాగన్న,కాప్రా ప్రెస్ క్లబ్ మదర్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఆదిమూలం శ్రీనివాస్ కోశాధికారి సురేష్, విజయ్, నర్సింగ్ గౌడ్, బాలరాజ్, రోజా రాణి, ప్రసాద్, లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ సెకండ్ వైస్ డిస్టిక్ గవర్నర్ శేఖర్ రెడ్డి, కలయన్ మిట్టపల్లి విజయ్ గౌడ్ షేర్ మణమ్మ, వికలాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా నియమితులైన లక్కినేని శ్యామ్ బాబుకి శుభాకాంక్షలు తెలిపిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజా తీర్పు టేకులపల్లి) మే 16**

టేకులపల్లి : కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా ఎన్నికైన లక్కీ నేని శ్యాంబాబు కోయగూడెం నందు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన లక్కినేని శ్యామ్ బాబు కి ఎమ్మెల్యే కోరం కనకయ్య కృతజ్ఞతలు తెలిపారుశాలువాతో సన్మానించి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపిన ఇ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ.... టేకులపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని, విశ్వాసంతో పని చేసి ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లి నాయకులతో మమేకమై పార్టీని మరింత బలం చేకూర్చాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు.

## సైబర్ నేరాల పట్ల మరియు తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలి

**(వై యాదగిరి ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) మే.16**

మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి డివిజన్ శ్రీరామ కాలనీలో సైబర్ నేరాలు మరియు యువత భవిష్యత్తు గురించి తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.లక్ష్మీనారాయణ రెడ్డి మరియు సబ్ ఇన్స్పెక్టర్ వి.లక్ష్మయ్య. సందర్భంగా మాట్లాడుతూ వయసుకు వచ్చిన పిల్లలు తప్పులు చేయకుండా జాగ్రత్త పడాలని, వారికి మంచి, చెడుల పట్ల అవగాహన తెలియజేయాలని అన్నారు. కొత్త వ్యక్తులతో పరిచయాలు చేసుకోకూడదని, ఆన్లైన్లో ఎక్కువసేపు గడపకుండా చూడాలని చెప్పారు. పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రులు వారికి మంచి విషయాలు తెలియజేయాలని అన్నారు. ఆన్లైన్లో వచ్చే లింకులను ఓపెన్ చేయకూడదని సైబర్ నేరాలపట్ల అవగాహన కలిగి ఉండాలి అని అన్నారు. కార్యక్రమంలో పహడి షరీఫ్ పోలీస్ సిబ్బంది మరియు కాలనీ వాసులు దూడల సుధాకర్ గౌడ్, కర్నాటి పద్మ, చంద్రకాంత్, బస్తీలో నివసించే మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దిశ మీటింగ్ - శాఖల పనితీరుపై సమీక్ష

### డబుల్ ఇండ్లు, రుణాలపై ఎంపీ విశ్వేశ్వర్ కీలక ఆదేశాలు రెడ్డి

**(వైయాదగిరి ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) మే.16**

రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ,పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి వివిధ శాఖల పనులపై సమీక్ష నిర్వహించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్ధవంతంగా అమలయ్యేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.విద్య,వైద్యం,గ్రామీణ నీటి సరఫరా,వ్యవసాయం,పంచాయితీ రాజ్,పౌర సరఫరాలు,పరిశ్రమలు,పశుసంవర్ధక శాఖ, మత్స్యశాఖ,ఉద్యానవనం,మిషన్ భగీరథ, గృహ నిర్మాణం,రహదారులు తదితర శాఖల పనితీరును జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డితో కలిసి సమీక్షించారు.ప్రభుత్వ పథకాలపై గ్రామాలు,మండలాలు,పట్టణాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎంపీ సూచించారు.అంగన్వాడీల్లో సిబ్బంది కొరత లేకుండా చూడాలని,పిల్లలకు పోషకాహారం, గుడ్డు,పాలు అందించాలని చెప్పారు.బాల్యవివాహాల నివారణపై దృష్టి పెట్టాలని,పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని విద్యాశాఖకు సూచించారు. అక్రమ మైనింగ్ను అరికట్టాలని,మత్స్యకారులకు శిక్షణతో పాటు అవసరమైన వలలు అందించాలని తెలిపారు. డబుల్ బెడ్రూం ఇండ్ల కేటాయింపులో స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వాలని హౌసింగ్ అధికారులకు సూచించారు.బ్యాంకు రుణాలపై వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించి,ముద్ర, విశ్వకర్మ వంటి పథకాల ద్వారా లబ్ధిదారులకు త్వరగా రుణాలు అందించాలని బ్యాంకర్లను ఆదేశించారు.జిల్లాలో అసంపూర్తిగా ఉన్న రహదారులను పూర్తి చేయాలని,పాడి ఉత్పత్తి పెంపుపై చర్యలు తీసుకోవాలని సూచించారు.పశువైద్య సేవలు అందుబాటులో లేకపోవడంపై స్పందించిన కలెక్టర్, గోపాలమిత్ర పథకం ద్వారా సేవలు మెరుగుపరచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకరయ్య, కసిరెడ్డి నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## హుస్నాబాద్ లో కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటన

- వరి ధాన్యం కొనుగోలు సజావుగా కొనసాగాలని ఆదేశం
- ఖరీఫ్ సీజన్ లో సన్న వరి ధాన్యం పండించాలని రైతులకు సూచన

**హుస్నాబాద్ మే 16 (ప్రజా తీర్పు )**

సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి శనివారం హుస్నాబాద్ లో క్షేత్ర పర్యటన చేశారు. మండలంలోని పందిళ్ళ గ్రామంలో గల షణ్ముఖ ఇండస్ట్రీస్, గౌరీ శంకర్ ఆగ్రో ఇండస్ట్రీస్, పవనసుత ఇండస్ట్రీలలో ధాన్యం దిగుమతి ప్రక్రియను శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగుతుందని, దిగుమతి చేసే ప్రతి మిల్లుకు నిర్దేశించిన లక్ష్యం ప్రకారం ధాన్యం దిగుమతి జరగాలని తెలిపారు. అకాల వర్షాలు పడితే ధాన్యం తడిసిపోతుందనే కారణం చేత ధాన్యాన్ని స్థానికంగా అందుబాటులో ఉన్న ట్రాక్టర్ మరియు ఇతర వాహనాలలో పంపించడం జరుగుతుందని మిల్లర్ యజమానులు ఇందుకు సహకరించాలని చెప్పారు. దిగుమతిలో జాప్యం జరగకుండా ఉండాలంటే ఎక్కువ మంది హమాలీలను అందుబాటులో ఉంచి షిఫ్ట్ ల వారీగా పని చేయించాలని ఆదేశించారు. గ్రామాల్లో స్థానికంగా పనిచేసే హమాలీలను సమకూర్చుకుని, ఎక్కడ కొనుగోలు కేంద్రాల్లో అక్కడ హమాలీలు పనిచేస్తే మిల్లులో దిగుమతికి ఆలస్యం కాదని ఈ బాధ్యతను స్థానిక తహసిల్దార్ చూసుకోవాలని అన్నారు. ధాన్యం దిగుమతి కాగానే మిల్లర్ అక్నాలెడ్జ్మెంట్, ట్రక్ షీట్ జనరేట్, ఓ పి ఎం ఎస్ అప్ లోడ్ పెండింగ్ ఉంచకుండా వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. దిగుమతిలో జాప్యం కాకుండా రెవెన్యూ అధికారులను నియమించినట్లు చెప్పారు. ఈ క్షేత్రస్థాయి పర్యవేక్షణలో కలెక్టర్ వెంట ఆర్డిఓ రామ్మూర్తి, ఏసీపీ సదానందం, తహసిల్దార్ లక్ష్మారెడ్డి, ఎస్సై లక్ష్మారెడ్డి, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు. వచ్చే ఖరీఫ్ సీజన్ లో సన్న వరి ధాన్యం పండించేందుకు ప్రతి రైతు ముందుకు రావాలని కలెక్టర్ కె. హైమావతి పిలుపునిచ్చారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాంలో వరి ధాన్యం దిగుమతి ప్రక్రియను తనిఖీ చేశారు. హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ లో 5000 మెట్రిక్ టన్నుల 2 గోదాంలలో హుస్నాబాద్, అక్కన్నపేట మండలాలకు సంబంధించిన వరి ధాన్యాన్ని దిగుమతి చేస్తున్నామని తెలిపారు. అకాల వర్షాల వలన రైతులు నష్టపోకుండా గోదాముల్లో ధాన్యం దిగుమతి చేస్తున్నామని, హమాలీలు ఇందులో మాత్రమే పనిచేయాలని బయటకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వచ్చే ఖరీఫ్ లో సన్న వడ్లను పండించాలని, సన్న వడ్లకు బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం సరిపోక ఇతర జిల్లాల నుండి దిగుమతి చేసుకున్నట్లు అందుకే రైతులు సన్న వరి పండించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.హుస్నాబాద్ నుండి కొత్తపల్లి వరకు రూ. 77.20 కోట్లతో నాలుగు వరుసల రోడ్డు నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. రోడ్డు వెంబడి చెట్లు, పొదల తొలగింపు ప్రక్రియ దాదాపు పూర్తయిందని, ఎలక్ట్రిక్ స్తంభాల షిఫ్టింగ్ పనులు వేగంగా కొనసాగుతున్నట్లు తెలిపారు. మున్సిపల్ కమిషనర్, కాంట్రాక్టర్ జాయింట్ పర్యవేక్షణ చేసి మున్సిపల్ ప్రాంతాల్లో పెండింగులో ఉన్న చెట్లు కటింగ్, మార్కింగ్ చేసిన వరకూ నివాసాలను తొలగించే ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత కాల వ్యవధిలోపు నిర్మాణం పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ వెంట విద్యుత్ శాఖ డీఈ, ఇతర అధికారులు ఉన్నారు.



## నాణ్యతలేని సీసీ రోడ్లు

- పర్యవేక్షణ లోపంతో అధికారులు ఆడిందే ఆట
- వర్షాకాలం నాటికి వరద ముప్పు తప్పేనా?

**హుస్నాబాద్ మే 16 (ప్రజా తీర్పు)**

మున్సిపాలిటీలోని 14వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణం విషయంలో సదర్ కాంట్రాక్టర్, మున్సిపాల్ ఏఈ అవగాహన లేకుండా చేస్తున్న తప్పుల వల్ల గత వర్షాకాలంలోనే వరద ప్రభావంతో ఇబ్బందులు పడ్డారని బిఎస్పి నియోజకవర్గ ప్రతినిధి పశ్చిమ రవీందర్ గౌడ్ ఆరోపించారు. నిబంధనలు పాటించకుండా మళ్లీ సీసీ రోడ్లమీద రోడ్లు ఎత్తు పోయడం వల్ల మళ్లీ వర్షాకాలంలో వరదలు వస్తే గతంలో వలె ఆర్థికంగా నష్టపోయే అవకాశాలు ఉన్నాయని ఇబ్బందులు పడతామని సదరు 14వ వార్డు ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు. పాత సీసీ రోడ్డు తొలగించి మళ్లీ కొత్త సీసీ రోడ్డు పోయవలసిన కాంట్రాక్టర్ అధికారుల అధిక లాభం కొరకు ప్రజలు ఎంత ఇబ్బందులు పడ్డా మాకు అవసరం లేదని రాత్రికి రాత్రి నాణ్యత రహితంగా రోడ్లు పోస్తూ ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్న పరిస్థితులు కనబడుతున్నాయని చెప్పారు. మొన్నటికి మొన్న సంధి రెడ్డి ఇంటి వద్ద నుండి గాంధీ వరకు పోసిన సీసీ రోడ్డు విషయంలో కూడా నిబంధనలు పాటించకుండా రోడ్డుమీద రోడ్డు వేసి ప్రజలను ఇబ్బందులు పెట్టే విధంగా నిర్మించడం జరిగిందని హుస్నాబాద్ మున్సిపాలిటీకి మంజూరైన రూ.10 కోట్ల అభివృద్ధి నిధులు ఎక్కువగా వెనుకబడి ఉన్న ప్రాంతాలలో డ్రైనేజీ కావచ్చు సిసి రోడ్లు కావచ్చు నిర్వహించవలసిన అవసరం ఉన్న కూడా 100 శాతం అభివృద్ధి అయిన వార్డులలో మళ్లీ ఏ రకంగా పెడుతున్నారని మున్సిపల్ కమిషనర్ ను ప్రశ్నించారు. రూ.10 కోట్ల అభివృద్ధి నిధులకు సంబంధించి జరిగిన పనుల మీద ఇప్పటికీ కూడ క్వాలిటీ కంట్రోల్ అధికారులు కన్నెత్తి చూసిన పరిస్థితులు లేవు. క్వాలిటీ కంట్రోల్ అధికారులు మొత్తం డబ్బు మత్తులో మునిగిపోయి సీసీ రోడ్లు గత నాలుగేళ్ల కింద మూడేళ్ల కింద పోసిన డ్రైనేజీలు కొట్టుకుపోయిన పరిస్థితి ఉన్నదని, పెద్ద పెద్ద గుంతలు ఏర్పడటం తో ఏ రకమైన నాణ్యత పరీక్షలు చేస్తున్నారో మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రజలు గాని అర్థం చేసుకోవాలని ప్రజాధనం దుర్వినియోగం విషయంలో మంత్రి విచారణ జరపాలని ఈ సందర్భంగా కోరారు. గత వర్షాకాలంలో మూడో వార్డులో వినాయక నగర్ వీధిలో మెంత తుఫాను వచ్చినప్పుడు ఆ వీధి కాలనీ మొత్తం మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్యవేక్షణ చేసి వచ్చే వర్షాకాలం నాటికి వరద ముప్పు లేకుండా చేస్తామని హామీ ఇచ్చి ఎటువంటి వరద నీటి నిరోధక చర్యలు తీసుకోకుండా ఇచ్చిన హామీని పట్టించుకోని పరిస్థితి కనబడుతుంది. అదేవిధంగా మున్సిపల్ కమిషనర్ 100 శాతం అభివృద్ధి అయిన వార్డులను వాటి వివరాలు ప్రకటించాలని అట్టి వార్డులకు నిధులు ఇవ్వద్దని, అభివృద్ధిలో వెనుకబడి ఉన్న వార్డులకే నిధులు కేటాయించాలని బీఎస్పీ పార్టీ పక్షాన కోరారు.

# రామంచ మోయ తుమ్మెద వాగులో అక్రమంగా ఇసుక తవ్వకాలు...

- ఇసుక తవ్వకాలకు జిల్లాలోని ప్రభుత్వ పెద్దల హస్తం ఉందని రైతులు గ్రామస్తుల ఆరోపణ...

**చిగురుమామిడి మే16 (ప్రజా తీర్పు)**



రామంచ మోయ తుమ్మెద వాగు లో ఎఫ్ టిఎల్ బఫర్ జోన్ పేరిట ఇసుక తవ్వకాలు భారీగా జరపడం చట్ట విరుద్ధమని రామంచ గ్రామస్తులు శనివారం గ్రామ శివారు మోయతుమ్మగా వాగులో ఇసుక తవ్వకాలు ఆపాలని భారీ ఎత్తున నిరసన తెలియజేశారు.ఇక వివరాల్లోకి వెళితే తమ గ్రామ పరిధిలోని వాగులో అనుమతులు లేకుండా పెద్ద ఎత్తున ఇసుక తవ్వకాలు జరిపే ఇటాచి ప్రోక్లెన్లు,ఇసుక తరలించడానికి టిప్పర్ లారీలను మోహరించి ఇసుక తవ్వకాలు జరుపుతుందండం అక్రమమని గ్రామ సర్పంచ్ ఒంటెల కిషన్ రెడ్డి,గ్రామస్తులు ఘటనా స్థలానికి చేరుకుని ఆందోళన చేసి ఇసుక తవ్వకాలు తాత్కాలికంగా నిలిపివేయించారు.అయితే కరీంనగర్ లోయర్ మానేర్ డ్యామ్ ఎఫ్ టిఎల్ పేరిట గత ఐదారు నెలలుగా ప్రణాళికలు చేస్తున్నారని ఇది తిమ్మాపూర్ రేణిగుంట బిడ్జి దగ్గరగా ప్రారంభించి దాని పరిధి దాటి చిగురుమామిడి మండలం రామంచ గ్రామ పరిధిలోకి చొచ్చుకొని ఇప్పటికే దాదాపు వంద మీటర్ల వరకు వచ్చారని గ్రామస్తులు తెలిపారు.గతంలో కూడా ఇలాగే వచ్చి గ్రామ పరిధిలోని వాగులో ఇలాగే ఇసుక తవ్వకాలు జరిపి తమ గ్రామ వాగులోని ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని గ్రామస్తులు,సమీప రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్ని సార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని ఘటనా స్థలానికి పరిశీలించడానికి వచ్చిన అధికారులను అడిగితే ఇది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పైలెట్ ప్రాజెక్టు అని అంటు మాట దాటవేస్తున్నారని అన్నారు.ఈ ఎఫ్ టిఎల్ పేరిట ఇసుక తవ్వకాలు జరిపితే గ్రామ పంచాయతీ పాలక వర్గానికి కనీస సమాచారం ఇవ్వకుండా తవ్వకాలు ఎలా జరుపుతారని గ్రామ సర్పంచ్ కిషన్ రెడ్డి ప్రశ్నించారు.ఇసుక తవ్వకాలు జరుపుతూ వాగులోని ఇసుక తరలించడం ద్వారా వాగు సమీపాన ఉన్న వ్యవసాయ బావులలో భూగర్భజలాలు అడుగంటి పోయి తమ పంటలకు సాగు నీరు అందక పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత నాలుగైదు రోజులుగా రామంచ వాగు శివారు పరిధిలోకి చొచ్చుకొని వచ్చి ఇసుక తవ్వకాలను పెద్ద ఎత్తున చేస్తున్నారని గ్రామస్తులు వాగు వద్దకు వెళ్లగా దాదాపు 8 ఇటాచీ ప్రోక్లైన్లు 10 టిప్పర్ లారీలు ఉన్నాయని ఇసుక తవ్వకాలు చేపట్టిన గుత్తేదారు పేరు అడిగితే అధికారులు మొహం చాటేశారని రైతులు తెలిపారు.ఈ సమాచారాన్ని చిగురుమామిడి తహశీల్దార్ ఎం రమేష్ కు తెలుపగా వెంటనే అక్కడికి చేరుకుని పరిశీలిస్తుండగా జిల్లాకు చెందిన ఓ ప్రభుత్వ పెద్ద ఫోన్ రావడంతో వారి సూచన మేరకు తహశీల్దార్ ఎం రమేష్ హుస్నాబాద్ లో ఓ సమావేశానికి హాజరయ్యే పని ఉందని అక్కడి నుంచి వెళ్లిపోయారని గ్రామ సర్పంచ్,గ్రామస్తులు తెలిపారు.ఈ లెక్కన చూస్తే జిల్లాకు చెందిన ప్రభుత్వ పెద్దల హస్తం ఉందని గ్రామ ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు.ఇసుక తవ్వకాలు చేయకుండా గ్రామస్తులు రైతులు అడ్డుకున్నారనే సమాచారం తెలియగానే కరీంనగర్ ఇరిగేషన్ ఇంజనీర్ సదయ్యతో పాటు సంబధిత అధికారులు,తిమ్మాపూరు సిఐ బిళ్ళ కోటేశ్వర్, చిగురుమామిడి ఎస్సై పృథ్వీధర్ గౌడ్, ఎస్ఐ తిరుపతి,పోలీసు సిబ్బంది అక్కడికి చేరుకున్నారు.ఈ విషయంపై ఇరిగేషన్ ఇంజనీర్ సదయ్యను ఆరా తీయగ ఇది రాష్ట్ర ప్రభుత్వ పైలెట్ ప్రాజెక్టు అని ప్రభుత్వం ఎఫ్ టిఎల్ టెండరు ద్వారా గుత్తేదారులతో బఫర్ జోన్ పరిధిలో ఇసుక తవ్వకాలు చేపడుతుందని తెలిపారు.కానీ రామంచ గ్రామ పంచాయతీ శివారు పరిధిలోకి చొచ్చుకొని వచ్చిన దానిగురించి వివరణ కోరగా ఈ సమస్య ప్రభుత్వం,ఉన్నదాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఇదిలా ఉండగా గ్రామ సర్పంచ్ కిషన్ రెడ్డి గ్రామస్తులు తమ గ్రామ వాగులోని ఇసుకను అక్రమంగా తరలిస్తే గ్రామస్తులదరం ఏకతాటిపైకి వచ్చి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు.తమ గ్రామ వాగు శివారు ప్రాంతంలో ఇసుక తవ్వకాలు పూర్తిగా ఆపివేయాలని డిమాండ్ చేశారు.ఇసుక తరలింపు తవ్వకాలు జరిపే యంత్రాలు ఇక్కడినుండి తరలించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్,గ్రామస్తులు రైతులు ఇసుక తవ్వకాలు ఆపాలంటూ సంతకాల సేకరణ చేసి ఇరిగేషన్ ఇంజనీర్ సదయ్యకు వినతి పత్రం అందజేశారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020